## ఢిల్లీ రైల్వే స్టేషన్‌లో తొక్కిసలాట.. 18 మంది మృతి

న్యూఢిల్లీ : న్యూఢిల్లీ రైల్వే స్టేషన్‌లో గత సాయంత్రం జరిగిన తొక్కిసలాటలో 18 మంది ప్రాణాలు కోల్పోయారు. పదుల సంఖ్యలో గాయపడ్డారు. మృతుల్లో 10 మంది మహిళలు, ముగ్గురు చిన్నారులు ఉన్నారు. కుంభమేళా ముగింపు దశకు చేరుకుంటుండటంతో సందర్శించేందుకు భక్తులు పోటెత్తడంతో ఈ దుర్ఘటన జరిగింది. ప్రయాగ్‌రాజ్ వెళ్లే ఎక్స్‌ప్రెస్ రైలు 14వ నంబర్ ప్లాట్‌ఫాంపై ఉండటంతో కుంభమేళాకు వెళ్లే భక్తులు అక్కడకు చేరుకున్నారు. అయితే, కుంభమేళాకే వెళ్లే స్వతంత్ర సేనాని ఎక్స్‌ప్రెస్, భువనేశ్వర్ రాజధాని ఎక్స్‌ప్రెస్ రైళ్లు ఆలస్యం కావడంతో వాటి కోసం వచ్చిన ప్రయాణికులు కూడా అదే సమయంలో 12, 13, 14 నంబర్ ప్లాట్‌ఫ్లాంపై ఉండటంతో ఒక్కసారిగా రద్దీ పెరిగి తొక్కిసలాట చోటుచేసుకుంది. తొక్కిసలాట ఘటనపై ప్రధానమంత్రి నరేంద్రమోదీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. తొక్కిసలాటలో పలువురు మృతి చెందినట్టు రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్, ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనా ధ్రువీకరించారు. రద్దీని అంచనా వేశామని, అయితే అంతా క్షణాల్లో జరిగిపోయింది రైల్వే పేర్కొంది. ఈ ఘటనపై అత్యున్నతస్థాయి విచారణకు ఆదేశించినట్టు తెలిపింది. ం

## మోదీ-ట్రంప్ సమావేశమైన కొన్ని రోజులకే భారత్‌కు భారీ షాక్ ఇచ్చిన అమెరికా

న్యూఢిల్లీ : అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్, బంగ్లాదేశ్ సహా పలు దేశాలకు భారీ షాక్ ఇచ్చారు. భారత్‌లో ఓటరు శాతాన్ని పెంచేందుకు ఇప్పటి వరకు అందిస్తున్న 21 మిలియన్ డాలర్ల (దాదాపు రూ.182 కోట్లు) సాయాన్ని నిలిపివేశారు. ప్రపంచ బిలియనీర్ ఎలాన్ మస్క్ సారథ్యంలోని డిపార్ట్‌మెంట్ ఆఫ్ గవర్నమెంట్ ఎఫిషి యన్స్ (డీవోజీఈ) తాజాగా ప్రకటించింది. అలాగే, బంగ్లాదేశ్‌ను రాజకీయంగా బలోపేతం చేసే లక్ష్యంతో కేటాయి స్తున్న 29 మిలియన్ డాలర్ల (దాదాపు రూ. 251 కోట్లు) సాయాన్ని కూడా నిలిపివేసింది. అంత ర్జాతీయ సాయంలో విస్తృతంగా విధిస్తున్న కోతల్లో భాగంగానే అమెరికా ఈ నిర్ణయం తీసుకుంది. భారత్, బంగ్లా దేశ్‌లో ఎన్నికల ప్రక్రియ, రాజకీయ స్థిరత్వాన్ని మెరుగుపరిచే ఉద్దేశంతో ఇప్పటి వరకు ఈ గ్రాంట్‌ను అంది స్తోంది. డొనాల్డ్ ట్రంప్, భారత ప్రధానమంత్రి నరేంద్రమోదీ సమావేశమైన కొన్ని రోజులకే అమెరికా ఈ నిర్ణయం తీసుకోవడం గమనార్హం. బడ్జెట్‌లో కోతలు లేకపోతే అమెరికా దివాలా తీస్తుందని మస్క్ ఇటీవల పలు మార్లు నొక్కి చెప్పారు. ఇప్పుడు బడ్జెట్‌లో కోత విధించడం ద్వారా భారత్, బంగ్లాదేశ్‌కు అందిస్తున్న సాయాన్ని నిలిపివేస్తున్నట్టు ప్రకటించింది. అమెరికా తాజా నిర్ణయంతో మరికొన్ని దేశాలకు కూడా సాయం నిలిచిపోనుంది.

## చికెన్ ధరలు ధమాల్.. వెలవెల బోతున్న మాంసం షాప్‌లు

మొదటి పేజి తరువాయి

సరిహద్దుల్లో చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి నిలిపివేస్తోంది. అంతేకాకుండా పొరుగురాష్ట్రాలైన ఏపీ, కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల నుండి వస్తున్న కోళ్లు, బాతుల వాహనాలను అడ్డుకొని తిరిగి వెనక్కి పంపుతున్నారు. ఎక్కడైనా కోళ్లు అనారోగ్యంతో మరణిస్తే వెంటనే సమాచారం అందించేందుకు టోల్ ఫ్రీ నెంబర్ 9100797300 విడుదల చేశారు. చనిపోయిన కోళ్లను అడ్డగోలుగా పడేయకుండా సురక్షితంగా పూడ్చిపెట్టాలని అధికారులు సూచించారు.యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం నేలపట్ల గ్రామంలోని ఓ కోళ్ల ఫారంలో శనివారం తెల్లవారుజామున ఒకేసారి 800 కోళ్లు మృతి చెందాయి. ఈ కోళ్లఫారంను నేలపట్లకు చెందిన శివ అనే వ్యక్తి కొంతకాలంగా లీజుకు తీసుకుని నడుపుతున్నాడు. ఉన్నట్టుండి ఒక్కసారిగా పెద్ద మొత్తంలో కోళ్లు చనిపోవడంతో పౌల్ట్రీ నిర్వాహకుల్లో ఆందోళన నెలకొంది. సమాచారం అందుకున్న మండల పశువైద్యాధికారి పృథ్వీరాజ్ ఫారం వద్దకు చేరుకుని మరణించిన కోళ్లకు పరీక్షలు నిర్వహించారు. చనిపోయిన కోళ్లకు బర్డ్‌ఫ్లూ లక్షణాలు లేవని, మరేదైనా వైరస్ వల్ల చనిపోయి ఉంటాయని తెలిపారు. పౌల్ట్రీ రైతులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. దీంతో కోళ్ల ఫాం నిర్వాహకులు మృతి చెందిన కోళ్లను భూమిలో పాతిపెట్టారు. కోళ్లు మృత్యువాత పడటంతో తీవ్రంగా నష్టపోయానని నిర్వాహకుడు శివ కన్నీరు పెట్టుకున్నాడు.వీటన్నింటి దృష్ట్యా తెలుగు రాష్ట్రాల్లో భారీగా చికెన్ విక్రయాలు తగ్గాయి. ధరలు కూడా పాతాలానికి పడిపోయాయి. బర్డ్ ఫ్లూ భయంతో అసలు చికెన్ కొనేవారే కరువయ్యారు. దీంతో ఈ రోజు ఆదివారం అయినప్పటికీ చికెన్ మార్కెట్లన్నీ ఖాళీగా వెలవెలబోతుంది. గతంలో కిలో రూ.300 పలికిన చికెన్ ప్రస్తుతం రూ.150కి చేరింది. బర్డ్ ఫ్లూ ఎఫెక్ట్ కారణంగా మార్కెట్ కు వచ్చే కోళ్ల సంఖ్య కూడా గణనీయంగా తగ్గింది. దీంతో మాంసం ప్రియులు కాస్త ధర ఎక్కువైనా మటన్ వైపు పరుగులు తీస్తున్నారు. మరికొందరు చేపలు, రొయ్యల కోసం పరుగులు తీస్తున్నారు. దీంతో ఈ రోజు ఎక్కడ చూసినా చేపల మార్కెట్లు జనాలతో కిటకిటలలాడుతున్నాయి.

## రేవంత్ కీలక ఢిల్లీ టూర్.. 'పెండింగ్' అన్నీ క్లియర్?


హైదరాబాద్ : : తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి మరోసారి ఢిల్లీ వెళ్లారు. ఆయన ఈ పర్యటనకు సిద్ధం అవుతుండగానే తెలంగాణ కాంగ్రెస్ ఇంచార్జి మారిపోయారు. మరోవైపు కొన్నాళ్లుగా కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీని కలవలేకపోతున్న రేవంత్.. ఈసారి మాత్రం కచ్చితంగా భేటీ అవనున్నట్లు తెలుస్తోంది. అధిష్ఠానంతో వరుస సమావేశాల అనంతరం రేవంత్ రాష్ట్రానికి సంబంధించిన కీలక ప్రతిపాదనలకు ఆమోద ముద్ర వేయించుకునే అవకాశం ఉంది. / తెలంగాణ కాంగ్రెస్ లో ఇటీవల కొన్ని పరిణామాలు చోటుచేసుకున్నాయి. దీంతోపాటు మంత్రివర్గ విస్తరణ, స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ వంటి కీలక అంశాలు ఓ కొలిక్కిరావాల్సి ఉంది. వీటిపై రేవంత్.. రాహుల్ తో చర్చించనున్నారు. అధికారంలోకి వచ్చి 15 నెలలు దాటినా తెలంగాణ మంత్రివర్గంలో ఇంకా కొన్ని జిల్లాలకు ప్రాతినిధ్యం లేదు. ఆరు ఖాళీలను భర్తీ చేయాల్సి ఉంది. విస్తరణ ఏడెనిమిది నెలలుగా వాయిదా పడుతోంది. ఈసారి మాత్రం కొలిక్కి తెచ్చే యోచనలో ఉన్నారు. ఇక టీపీసీసీకి కొత్త ఇంఛార్జ్ రాకతో పార్టీ పరంగా తీసుకోవాల్సిన చర్యలపై చర్చించనున్నట్లు తెలుస్తోంది. రాహుల్ టీంలో కీలకంగా ఉన్న మీనాక్షి నటరాజన్ కు తెలంగాణ బాధ్యతలు అప్పగించడం అంటే.. కాంగ్రెస్ హై కమాండ్ ఉద్దేశం ఏమిటో తెలుస్తోందతి. తెలంగాణలో కులగణన పూర్తితో సూర్యాపేట, గద్వాల్ లో ఏప్రిల్ లో సభలు ఏర్పాటు చేయాలని రేవంత్ భావిస్తున్నారు. ఈ సభలకు రాహుల్ ను ఆహ్వానించనున్నారు. మరో కీలకం అంశం ఎస్సీ వర్గీకరణపై తీసుకున్న నిర్ణయాలను పార్టీ అగ్ర నాయకత్వానికి రేవంత్ వివరించనున్నారు. అయితే, మంత్రివర్గ విస్తరణకు కచ్చితంగా ఆమోదం లభిస్తుందని పార్టీ నాయకులు అంచనా వేస్తున్నారు. సామాజిక సమీకరణాల ఆధారంగా మంత్రివర్గ తుది జాబితా, నామినేటెడ్ పదవుల భర్తీపై రాహుల్ తో రేవంత్ చర్చించనున్నారు. స్థానిక ఎన్నికలకు ముందే నామినేటెడ్ పదవులు భర్తీ చేయాలనేది రేవంత్ ఉద్దేశం.

## ప్రత్యర్థికి పదవి.. చక్రం తిప్పిన యనమల

మొదటి పేజి తరువాయి

గత ప్రభుత్వంలో మంత్రిగానూ పనిచేశారు. ఇక 2004 నుంచి 2019 వరకు జరిగిన వరుస ఎన్నికల్లో ఇక్కడ నుంచి టీడీపీకి ఎదురుదెబ్బలే తగిలాయి. గత ఎన్నికల్లో తుని నుంచి వైసీపీ అభ్యర్థిగా రాజా పోటీ చేయగా, ఆయనపై యనమల కుమార్తె దివ్య పోటీ చేసి ఎమ్మెల్యేగా గెలిచారు. ఇలా దాదాపు 20 ఏళ్ల తర్వాత తుని సీటు టీడీపీ వశమైంది. అయితే చంద్రబాబు 4.0 ప్రభుత్వంలో యనమలకు షాక్ తగిలింది. ప్రత్యక్ష రాజకీయాలకు దూరంగా ఉండాలని నిర్ణయించుకున్న ఆయన పదవులపై ఆశ వదులుకోలేదు. 1995లో చంద్రబాబు తొలిసారి సీఎం అయిన నుంచి యనమల కీలక పదవులు నిర్వహించారు. ముఖ్యంగా ఆర్థిక మంత్రిగా చంద్రబాబు ప్రభుత్వానికి వెన్నుదన్నుగా నిలిచేవారు యనమల. అయితే ప్రస్తుత ప్రభుత్వంలో ఆయన పాత్ర ఏమీ లేకపోవడంతో పార్టీపై అసంతృప్తిగా ఉన్నారని ప్రచారం జరిగింది. దీనికితోడు గత ఏడాది డిసెంబరులో కాకినాడ సెజ్ భూములను రైతులకు తిరిగి ఇచ్చేయాలని లేఖ రాశారు. అదే సందర్భంగా ఆయన కొన్ని వివాదాస్పద విమర్శలు చేయడంతో ముఖ్యమంత్రి చంద్రబాబుతో ఆయన గ్యాప్ వచ్చినట్లు అనుమానాలు వ్యాపించాయి. ఈ నేపథ్యంలో తాను పార్టీకి విధేయుడినని చెప్పుకున్న యనమల.. తన విధేయుత చాటుకునేందుకు తగిన సమయం కోసం వేచిచూశారని చెబుతున్నారు. అయితే తుని మున్సిపల్ వైస్ చైర్మన్ ఉప ఎన్నికకు కొద్దిరోజుల క్రితం షెడ్యూల్ విడుదలైంది. అయితే మున్సిపాలిటీలో వైసీపీకి బలం ఉండటంతో ఆ ఎన్నిక యనమలకు సవాల్ గా మారింది. ఇక ఇదే సమయంలో ఆయన రాజకీయ ప్రత్యర్థి మాజీ మంత్రి దాడిశెట్టి రాజాకు వైసీపీ ప్రమోషన్ ఇచ్చింది. దీంతో ఇటు సొంత పార్టీలో ప్రత్యర్థులకు.. చిరకాల రాజకీయ ప్రత్యర్థికి ఒకేసారి షాక్ ఇవ్వాలని భావించిన యనమల.. వైసీపీ కౌన్సిలర్లతో ఆపరేషన్ ఆకర్ష్ స్టార్ట్ చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ముగ్గురు కౌన్సిలర్లను పార్టీలో చేర్చుకున్నారు. ఇక తాజాగా ఒకేసారి పది మందికి టీడీపీలో చేర్చుకుని మున్సిపాలిటీలో ఆధిపత్యం సాధించారు. దీంతో త్వరలో జరిగే వైస్ చైర్మన్ ఎన్నికలో టీడీపీ విజయం సాధించే అవకాశాలు కనిపిస్తున్నాయంటున్నారు. చాలా కాలం నుంచి స్థానిక రాజకీయాలపై పెద్దగా ఫోకస్ చేయని యనమల ఇప్పుడు పట్టుబిగించడంతో వైసీపీ నేతలు షాక్ తిన్నారు. ఏదైనా యనమల రాజకీయ చతురతలో వాడి తగ్గలేదని నిరూపించారు.

## కేసీఆర్ పాలనను అసహ్యించుకోవడానికి 9 ఏళ్లు పడితే, రేవంత్ పాలనను 9 నెలలకే అసహ్యించుకుంటున్నారు: ఈటల




హైదరాబాద్ : బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. కేసీఆర్ పాలనను అసహ్యించుకోవడానికి 9 ఏళ్లు పడితే, రేవంత్ రెడ్డి పాలనను 9 నెలలకే అసహ్యించుకున్నారని విమర్శించారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలను ప్రజల నమ్మరని అన్నారు. కేసీఆర్ పాలనలో ఆర్థిక వ్యవస్థ ధ్వంసమైందని వ్యాఖ్యానించారు. కేంద్ర నిధులతోనే బీఆర్ఎస్ అభివృద్ధి పనులు చేపట్టిందని ఈటల స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వంలో 70కి పైగా మంత్రులు ఉంటే, అందులో 30కి పైగా బీసీ మంత్రులు ఉన్నారని వివరించారు.

ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఆ రెండు పార్టీలకు అభ్యర్థులు కరవయ్యారు: లక్ష్మణ్

ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు అభ్యర్థులు కరవయ్యారని బీజేపీ రాజ్యసభ సభ్యుడు డాక్టర్ కె.లక్ష్మణ్ ఎద్దేవా చేశారు. బీజేపీ అభ్యర్థులను ఎమ్మెల్సీలుగా గెలిపిస్తే ప్రజల తరఫున ప్రభుత్వాన్ని ప్రశ్నించే గొంతుకలు అవుతారని వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి పాలనపై ప్రజలు అసంతృప్తితో ఉన్నారని అన్నారు. కాంగ్రెస్ సర్కారు అవినీతిలో కూరుకుపోయిందని... గత ప్రభుత్వంలో 3-4 శాతం కమీషన్ తీసుకుంటే, ఈ కాంగ్రెస్ ప్రభుత్వంలో 12 శాతం వరకు కమీషన్ తీసుకుంటున్నారనివిమర్శించారు.

## రాజకీయ నేతల ముసుగులో ఉన్న నేరస్థులను ఏరిపారేయాలి: సీఎం చంద్రబాబు..

మొదటి పేజి తరువాయి



వెతుక్కుంటున్నారని ఆయన మండిపడ్డారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో అందుబాటులో ఉన్న పార్టీ నేతలతో ముఖ్యమంత్రి చంద్రబాబు సమావేశం అయ్యారు. ఏపీలో జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికలు, అలాగే టీడీపీ కార్యకర్తల సంక్షేమంపై పార్టీ నేతలతో ఆయన ప్రధానంగా చర్చించారు. ఈ కార్యక్రమంలో మంత్రి నిమ్మల రామానాయుడు, టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, ఎమ్మెల్సీ అశోక్ బాబు, ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎవరికి మద్దతు ఇవ్వాలనే అంశంపై త్రిసభ్య కమిటీ ఏర్పాటు చేసేందుకు సీఎం చంద్రబాబు నిర్ణయించారు. ఎంపీ భరత్, ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవి రావు, ఏఎస్ రామకృష్ణలతో కమిటీ ఏర్పాటుకు ఆయన నిర్ణయం తీసుకున్నారు. ఉమ్మడి ఉభయగోదావరి, కృష్ణ-గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలను సీరియస్‌గా తీసుకోవాలని చంద్రబాబు ఆదేశాలు జారీ చేశారు. కష్టపడి పని చేసి భారీ మెజారిటీతో కూటమి అభ్యర్థులు ఆలపాటి రాజా, పేరాబత్తుల రాజశేఖర్‌ను గెలిపించాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. అలాగే పార్టీ కార్యకర్తల సంక్షేమంపైనా నేతలను ఆరా తీశారు. ఇప్పటివరకూ కార్యకర్తల సంక్షేమానికి ఎంత ఖర్చు పెట్టింది, చెల్లించాల్సినవి ఇంకెన్ని ఉన్నాయనే అంశాలను నేతలతో చంద్రబాబు చర్చించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. "నేరస్థులు రాజకీయం ముసుగులో ఉంటే ప్రజాస్వామ్యానికి ఎంతో ప్రమాదం. అలాంటి వారిని గుర్తించి ఏరివేయాల్సిన అవసరం ఉంది. గత ఐదేళ్లపాటు రాష్ట్రం రావణకాష్టంగా మారింది. తప్పులు మీద తప్పులు చేసి ప్రజలు, ప్రతిపక్షాలను హింసించారు. ఐదేళ్లపాటు ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసి.. అది చాలదన్నట్లు ఇప్పుడు కొత్తదారులు వెతుకుతున్నారు. ఒక అబద్ధాన్ని పదేపదే చెప్పి నిజమని నమ్మించాలని తాపత్రయ పడుతున్నారు. స్వార్థ ప్రయోజనాల కోసం ఎంతటివారినైనా ముంచేందుకు ఏమాత్రం వెనుకాడడం లేదు. నా దళితులు నా దళితులు అంటూనే వారిని నట్టేట ముంచే రకాలు కనిపిస్తున్నారు. ఆటవిక రాజ్యంలో దాడులు, ఊచకోతలు, విధ్వంసాలు, హత్యలు జరిగాయి. మనది ప్రజాస్వామ్యం, ఇక్కడంతా చట్టపరంగానే పరిపాలన సాగుతోందని" చెప్పారు.

## ఉప ఎన్నికలు ఎలా వస్తాయో కేటీఆర్ చెప్పాలి

మొదటి పేజి తరువాయి



రేవంత్ ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేశారు. సీఎం రేవంత్ రెడ్డి ఉప ఎన్నికలు ఎలా వస్తాయో కేటీఆర్ చెప్పాలని.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డిమాండ్ చేశారు. కోర్టులు చేసే పని కేటీఆర్ చేయాలనుకుంటున్నారని ఎద్దేవా చేశారు. ఢిల్లీలో రాహుల్ గాంధీని కలిసిన తర్వాత సీఎం రేవంత్ రెడ్డి మీడియాతో ఇష్టాగోష్టిగా మాట్లాడారు. ఈ సందర్భంగా పలు అంశాలపై స్పందించారు. రాజ్యాంగంలో ఉన్నదే కోర్టులు అనుసరిస్తాయని.. గతంలో సబిత, తలసాని ఏ పార్టీ బీఫామ్‌పై గెలిచారని ప్రశ్నించారు. ఎవరి హయాంలో మంత్రులు అయ్యారో కేటీఆర్ చెప్పాలమి సీఎం రేవంత్ రెడ్డి డిమాండ్ చేశారు. సంక్షేమానికి బాటలు.. కులగణనపైనా సీఎం స్పందించారు. 'కులగణన, ఎస్సీ వర్గీకరణలో తెలంగాణ ఒక రోల్ మోడల్. కులగణన ద్వారా ప్రజా సంక్షేమానికి బాటలు వేస్తున్నాం. రాహుల్ గాంధీ చెప్పింది నేను కచ్చితంగా చేస్తా. రాష్ట్రంలో కులగణన సమగ్రంగా నిర్వహించాం. ఇందులో వెల్లడైన వివరాల ఆధారంగా భవిష్యత్తులో కమిషన్ లేదా కమిటీ వేస్తాం. ప్రజలకు ఏ విధంగా సంక్షేమ ఫలాలు అందజేయాలో ఆలోచన చేస్తాం' అని ముఖ్యమంత్రి వివరించారు. వ్యక్తిగతంగా మాట్లాడలేదు.. 'ప్రధాని మోదీ గురించి నేను వ్యక్తిగతంగా మాట్లాడలేదు. మోదీ పుట్టుకతో బీసీ కాదని మాత్రమే చెప్పాను. పుట్టుకతో బీసీ కాదు కాబట్టే.. బీసీల పట్ల ప్రధానికి చిత్తశుద్ధి లేదని అన్నాను. దాంట్లో తప్పేముంది. నా వ్యాఖ్యలను బండి సంజయ్, కిషన్‌రెడ్డి, వక్రీకరించారు. మోదీకి చిత్తశుద్ధి ఉంటే జనగణనలో కులగణన కూడా చేయాలి' అని సీఎం రేవంత్ రెడ్డి డిమాండ్ చేశారు. బీసీని ముఖ్యమంత్రి చేయలేదు.. రేవంత్ చేసిన ఈ కామెంట్స్‌పై కేంద్రమంత్రి కిషన్ రెడ్డి స్పందించారు. 'దశాబ్దాల పాటు అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ.. జాతీయ జనగణనలో బీసీ కులగణన ఎందుకు చేపట్టలేదు. ఒక్క బీసీని కూడా ఎందుకు ముఖ్యమంత్రిని చేయలేదు. ప్రధాని మోదీ కులం ఏంటో నాకు నిన్ననే తెలిసింది. సీఎం హోదాలో ఉన్న రేవంత్ రెడ్డి ప్రధానికి కులాన్ని ఆపాదించారు. కన్వర్టెడ్ బీసీ అంటూ అసంబద్ధ ఆరోపణ చేశారు' అని కిషన్ రెడ్డి వ్యాఖ్యానించారు.కాంగ్రెస్ హయాంలోనే..'1994లో గుజరాత్‌లో కాంగ్రెస్ అధికారంలో ఉంది. అప్పటి కాంగ్రెస్ సీఎం ఛబీల్‌దాస్ మెహతా హయాంలోనే మోదీకి సంబంధించిన కులాన్ని బీసీలోకి చేర్చారు. 1970 తర్వాతే అనంత్‌రామన్ కమిషన్ బీసీ కులాలను వెలుగులోకి తీసుకువచ్చింది. అప్పటివరకు 93 బీసీ కులాలుంటే.. ఆ తర్వాత 118కి పెరిగాయి. గౌడ, ముదిరాజ్, మున్నూరుకాపు, యాదవ ఇతరత్రా బీసీ కులాలు వెలుగులోకి వచ్చాయి. ఇప్పుడు వీరందరినీ రేవంత్ కన్వర్టెడ్ బీసీలుగా పరిగణిస్తున్నారా?' అని కిషన్ రెడ్డి ప్రశ్నించారు.

## గురుకులాల్లో వృత్తి విద్యా కోర్సులు ప్రారంభించండి.. ఉపముఖ్యమంత్రి భట్టి

హైదరాబాద్ : తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న గురుకులాల్లో వృత్తి విద్యా కోర్సులు ప్రవేశపెట్టాలని, స్టడీ సర్కిళ్లను ఉద్యోగ కల్పన కేంద్రాలుగా మార్చాలని ఉపముఖ్యమంత్రి భట్టివిక్రమార్క, మంత్రి పొన్నం ప్రభాకర్ అధికారులకు సూచించారు. 2025-26 బడ్జెట్ ప్రతిపాదనలపై తాజాగా సచివాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ.. గురుకుల విద్యాలయాల్లో రెసిడెన్షియల్ పద్ధతిలో విద్యార్థులు పూర్తిగా అందుబాటులో ఉంటారు. ఈ నేపథ్యంలో వారందరికీ ఒకేషనల్ కోర్సులు ప్రవేశపెడితే ప్రయోజనం ఉంటుందని అధికారులకు తెలిపారు. బీసీ స్టడీ సర్కిళ్లలో తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ జాబ్ క్యాలెండర్‌ను అనుసరించి శిక్షణ ఇవ్వాలని ఆదేశించారు. డీఎస్సీ, బ్యాంకింగ్ వంటి పరీక్షలపైనా దృష్టి సారించాలని అన్నారు. అంతేకాకుండా రాష్ట్రంలోని సంక్షేమ వసతిగృహాలు, గురుకులాల భవనాలకు అవసరైన మరమ్మతులు, కిటికీలు, ప్రధాన ద్వారాలకు దోమతెరల ఏర్పాటుకు నిధులు కేటాయిస్తామని, అలాగే అద్దె భవనాల బకాయిలు కూడా వెంటనే విడుదల చేస్తామని పేర్కొన్నారు. అనంతరం ఆర్టీసీ ఆస్తులు, నిర్వహణ, ఆదాయ వనరులపై, ఎలక్ట్రిక్ బస్సుల కొనుగోలు, వాటికి ఛార్జింగ్ స్టేషన్ల ఏర్పాటు వంటి తదితర అంశాలపై చర్చించారు.

**జేఈఈ మెయిన్ బీఆర్క్/బి ప్లానింగ్ 2025 ప్రాథమిక కీ విడుదల.. త్వరలో ఫలితాలు**

దేశంలోని ప్రతిష్ఠాత్మక విద్యా సంస్థల్లో 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించి బీ ఆర్క్, బీ ప్లానింగ్ ప్రవేశాలకు నిర్వహించిన జేఈఈ మెయిన్ సెషన్-1 పేపర్ 2ఏ, 2బి ప్రాథమిక కీని నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ వెలువడింది. ఈ మేరకు ఎన్‌టీఏ ప్రకటన విడుదల చేసింది. పరీక్షలకు హాజరైన అభ్యర్థులు ఫిబ్రవరి 15 నుంచి 16వ తేదీ వరకు అభ్యంతరాలను ఆన్‌లైన్ ద్వారా తెలుపవచ్చని అన్నారు. కాగా జేఈఈ మెయిన్ బీఆర్క్/బి ప్లానింగ్ 2025 జనవరి 30వ తేదీన జరిగిన సంగతి తెలిసిందే. తాజాగా జేఈఈ (మెయిన్) తుది ఫలితాలు విడుదలైనాయి. త్వరలోనే జేఈఈ మెయిన్ బీఆర్క్/బి ప్లానింగ్ ఫలితాలు కూడా వెల్లడికానున్నాయి.

## తెలంగాణలో ఊపందుకున్న క్యాస్ట్ పాలిటిక్స్.. ప్రధాని మోదీని రేవంత్ ఎందుకు టార్గెట్ చేశారు?

మొదటి పేజి తరువాయి

సంవత్సరం గడిచాక.. ఇప్పుడు తెలంగాణ రాజకీయాల్లో కులాల ప్రస్తావన చర్చనీయాంశంగా మారింది. ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. అసలు ప్రధాని మోదీ బీసీ కులానికి చెందిన వ్యక్తి కాదని వ్యాఖ్యానించారు. ఈ కామెంట్స్‌పై బీజేపీ భగ్గుమంది. కారణం ఏంటీ.. ఇటీవల తెలంగాణలో కులగణన జరిగింది. ఈ నివేదికను సీఎం రేవంత్ అసెంబ్లీలో ప్రవేశపెట్టారు. అప్పటినుంచి ప్రభుత్వంపై విమర్శలు పెరిగాయి. ప్రభుత్వానివి కాకి లెక్కలని బీఆర్ఎస్ విమర్శించింది. కానీ బీజేపీ మాత్రం కొత్త అంశాన్ని తెరపైకి తీసుకొచ్చింది. ముస్లింలను బీసీల్లో ఎలా కలుపుతారని కేంద్రమంత్రి బండి సంజయ్ లాంటివారు ప్రశ్నించారు. దీనికి తాము వ్యతిరేకమని స్పష్టం చేశారు. బీసీల్లోకి ముస్లింలు.. కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాల కారణంగా.. బీసీలు.. ముఖ్యంగా హిందువులు నష్టపోతారని సంజయ్ పదేపదే వ్యాఖ్యానిస్తున్నారు. బీజేపీ ఓబీసీలను ముఖ్యమంత్రులను, ప్రధాలను చేస్తుంటే.. కాంగ్రెస్ మాత్రం మోసం చేస్తుందని కమలం నేతలు విమర్శలు గుప్పించారు. ఈ నేపథ్యంలోనే సీఎం రేవంత్.. ప్రధాని కుల ప్రస్తావన తీసుకొచ్చారు. రేవంత్ ఏమన్నారు..

'ప్రధాని నరేంద్ర మోదీ పుట్టుకతో బీసీ కాదు. లీగల్లీ కన్వర్టెడ్ బీసీ. నేను చాలా జాగ్రత్తగా ఈ పదం వాడుతున్నా. లీగల్లీ కన్వర్టెడ్ బీసీ. మోదీది పుట్టుకతో ఉన్నత కులం. కానీ 2001లో ముఖ్యమంత్రి అయ్యాక ఆయన కులాన్ని బీసీ కులాల్లో కలుపుకున్నారు అని' ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. ఫిబ్రవరి 14న శుక్రవారం నాడు రేవంత్ ఈ కామెంట్స్ చేశారు. మోదీ ప్రస్తావన ఎందుకు.. ముఖ్యమంత్రి రేవంత్ చేసిన ఈ వ్యాఖ్యలపై బీజేపీ నేతలు వరుసగా కౌంటర్లు ఇచ్చారు. రాహుల్ గాంధీ కులం ఏంటని ప్రశ్నలు సంధించారు. తెలంగాణ కులగణనపై తాము ప్రశ్నిస్తుంటే.. మోదీ కుల ప్రస్తావన ఎందుకని ప్రశ్నించారు. ఇదే అంశంపై రెండ్రోజులుగా బీజేపీ నేతలు మాటల దాడి చేస్తున్నారు. దీంతో తెలంగాణ రాజకీయం అంతా కులాల చుట్టూ తిరుగుతోంది. మోదీ చరిత్ర ఏంటీ.. ప్రధాని నరేంద్ర మోదీ.. 1950 సెప్టెంబరు 17న గుజరాత్‌లోని వాద్ నగర్ ప్రాంతంలో జన్మించారు. మోద్ ఘాంచి అనే కులంలో మోదీ పుట్టారని బీజేపీ నేతలు చెబుతున్నారు. మోదీ పుట్టినప్పుడు ఆయన కులం జనరల్ (ఓసీ) జాబితాలోనే ఉంది. కానీ.. మండల్ కమిషన్ సిఫారసు మేరకు మోద్ ఘాంచి కులాన్ని గుజరాత్ ప్రభుత్వం ఓబీసీల జాబితాలో చేర్చింది. అప్పుడు ఉంది కాంగ్రెస్సే.. 'మండల్ జాబితా 91(ఎ)లో మోద్ ఘాంచి కులం ఉంది. 1994 జూలై 25న ఓబీసీ కులాల జాబితాలో మోద్ ఘాంచి కులాన్ని చేర్చుతూ.. గుజరాత్ ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసింది. ఇదే అంశాన్ని జాతీయ బీసీ కులాల కమిషన్ వెల్లడించింది' అని ఇటీవల కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. 'మోద్ ఘాంచి కులాన్ని గుజరాత్‌లో ఓబీసీ జాబితాలో చేర్చే సమయంలో.. నరేంద్ర మోదీ ఏ ఎన్నికల్లో పోటీ చేయలేదు. ఆయన సంస్థ కోసం పనిచేసేవారు. ఆ సమయంలో కాంగ్రెస్ పార్టీనే గుజరాత్‌లో అధికారంలో ఉంది' అని అమిత్ షా వ్యాఖ్యానించారు.

## ఎర్ర బుక్కు ని తట్టుకోవడం కష్టమేనా ?

అమరావతి : రెడ్ బుక్ తెలుగులో ఎర్ర బుక్. ఇది మొదట్లో నారా లోకేష్ యువ గళం సందర్భంగా పరిచయం చేసిన మాట. అప్పట్లో ఎర్ర బుక్ ఏంటో అని అంతా అనుకున్నారు. కానీ ఇపుడు ఏపీలో ఎర్ర బుక్ గురించే అతి పెద్ద చర్చగా ఉంది. ఎర్ర బుక్ రాజ్యాంగం అని వైసీపీ నిత్యం స్మరిస్తోంది. పొరుగు రాష్ట్రంలో దీనిని స్ఫూర్తిగా తీసుకుని అక్కడ నేతలు పింక్ బుక్ అని అంటున్నారు. / ఏపీలోనే వైసీపీ నేతలు కూడా తాము ఒక బుక్ రాస్తామని చెబుతునారు. ప్రజలు కూడా కూటమి అరాచకాల మీద బుక్ రాయాలని కోరుతున్నారు. ఇలా ఇంతలా ఇన్నేసి బుక్స్ రాయించేలా చేసింది రెడ్ బుక్. ఇది ఇంతలా పాపులర్ అవుతుందని తాను కూడా అనుకోలేదని ఆ మధ్యన దావోస్ టూర్ లో మంత్రి నారా లోకేష్ వ్యాఖ్యానించారు కూడా. ఇదిలా ఉంటే రెడ్ బుక్ అన్నది ప్రజలకు చెప్పే అమలు చేస్తున్నామని లోకేష్ తాజాగా సంచలన వ్యాఖ్యలు చేశారు. తాను 90 దాకా బహిరంగ సభలలో రెడ్ బుక్ ని చూపించి ప్రజల మధ్యనే ఈ విషయాలు చెప్పాను అన్నారు. తమను అప్పటి వైసీపీ ప్రభుత్వం పెట్టిన ఇబ్బందులు వారి చేసిన అరాచకాల మీద తాము అధికారంలోకి వచ్చిన వెంటనే చట్ట ప్రకారం న్యాయబద్ధంగా చర్యలు తీసుకుంటామని చెప్పామని అన్నారు. ఇపుడు వల్లభనేని వంశీ ఒక దళితుడిని కిడ్నాప్ చేసిన ఘటనలో అరెస్ట్ అయ్యారని తొందరలో అనేక వాస్తవాలు బయటకు వస్తాయని ఆయన చెప్పారు. ఇదిలా ఉంటే రెడ్ బుక్ లో రాసుకున్న అక్రమాలు చేసిన అధికారులు నేతల విషయంలో చట్టపరమైన చర్యలు తప్పవని లోకేష్ స్పష్టమైన వైఖరితో ఉన్నారు. ఈ విషయంలో ప్రజల మధ్యనే అన్నీ చెప్పామని అంటున్నారు. చూడబోతే వంశీ అరెస్ట్ అయ్యారు ఆయన తరువాత ఎవరు అన్న చర్చ కూడా వస్తోంది. అయితే రెడ్ బుక్ లో రాసిన పేర్లు ప్రకారం అందరి మీద సరైన ఆధారాలతో చట్టబద్ధంగానే అరెస్టులు కేసులు ఉంటాయని అంటున్నారు. ప్రజలలో రెడ్ బుక్ ని చూపించే ఇవన్నీ చేస్తున్నామని చెబుతున్నారు. కాబట్టి నాటి అరాచక పాలన చేసిన వారికి శిక్షలు పడితే ఎవరూ ఈ విషయంలో సానుభూతి చూపించే అవకాశమే లేదని టీడీపీ నేతలు అంటున్నారు. మరో వైపు చూస్తే వైసీపీ అధికారంలో ఉంటే టీడీపీ కేంద్ర కార్యాలయం మీద దాడులు చేశారని అలాతే తమ ఇళ్ళ వద్దకు వచ్చి తాళ్ళతో కట్టారని లోకేష్ చెబుతున్నారు. దీనిని బట్టి చూస్తే ఏ ఒక్కరినీ వదిలేది లేదనే స్పష్టం అవుతోంది. దాంతో ఎర్ర బుక్కుని తట్టుకోవడం కష్టమే అన్న భావన వైసీపీలో ఏర్పడుతోంది. ఎంత సైలెంట్ గా ఉన్నా ఎక్కడో ఉన్నా సరే సరైన టైం లో వారిని తెచ్చి కేసులు కట్టి ఆధారసహితంగా నిరూపిస్తామని కూటమి పెద్దలు చెబుతున్న దానిని బట్టి చూస్తే రెడ్ బుక్ టఫ్ టాస్క్ అని అర్థమవుతోంది. వైసీపీ అధినాయకత్వం చెప్పినంత సులువుగా కేసులదేముందబ్బా అన్నదైతే ఎవరికీ ఉండదని అంటున్నారు. మొత్తానికి వైసీపీ శిబిరంలో రెడ్ బుక్ అలజడి రేపుతోందా అన్నది మాత్రం చర్చగానే ఉంది.

## ఎన్టీఆర్ ట్రస్ట్ కు రూ.50 లక్షల భారీ విరాళం ప్రకటించిన పవన్ కల్యాణ్

మొదటి పేజి తరువాయి



మీరు కార్యక్రమానికి రండి చాలు అన్నారు. కానీ నాకు టికెట్ కొనకుండా రావడం గిల్టీగా అనిపిస్తోంది. అందుకే నా వంతుగా తలసేమియా బాధితుల సహాయార్థం ఎన్టీఆర్ ట్రస్ట్ కు రూ.50 లక్షల విరాళం ప్రకటిస్తున్నాను. నా దగ్గరికి కూడా కొందరు బాధితులు వస్తుంటారు. అలాంటి వారికి సాయం చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు గారి కార్యాలయానికి లేఖ రాస్తే ఆయన స్పందన అద్భుతంగా ఉంటుంది. ఎంత సేపూ పనేనా... సహాయంలోనూ వినోదం పొందవచ్చని ఈ మ్యూజికల్ నైట్ ద్వారా నిరూపించారు. ఈ కార్యక్రమానికి సంగీతం అందిస్తున్న మ్యూజిక్ డైరెక్టర్ తమన్ కు అభినందనలు. ఇక, నారా భువనేశ్వరి గారంటే నాకు అమితమైన గౌరవం. ఆమె ఎంత దృఢసంకల్పం ఉన్న వ్యక్తో నాకు తెలుసు. కష్టనష్టాల్లో ఆమె వెనుకంజ వేయకుండా నిలిచిన తీరు స్ఫూర్తిదాయకం. బాలకృష్ణ గారి గురించి చెప్పాలంటే... ఆయనను ఎప్పుడు కలిసినా సర్ అని పిలవాలనిపిస్తుంది. కానీ ఆయన మాత్రం బాలయ్య అని పిలువు అంటుంటారు. బాలకృష్ణ గారి వ్యక్తిత్వం చాలా ప్రత్యేకం... ఆయన ఎవరినీ లెక్క చేసే మనిషి కాదు. తాను అనుకున్న దానిపై గట్టిగా నిలబడతారు. తన నటనతో తరతరాలుగా ప్రేక్షకులను అలరిస్తున్నారు. అటు సినిమాలు, ఇటు సేవలు... అందుకే ఆయనకు కేంద్రం పద్మభూషణ్ ప్రకటించింది" అని పవన్ కల్యాణ్ వివరించారు.

## అధిక ఉత్తీర్ణతే మా ధ్యేయం :వేలేరుపాడు ఉన్నత పాఠశాల హెచ్, ఎం



వేలేరుపాడు :(జనం రిపోర్టర్ ):వేలేరుపాడు ఉన్నత పాఠశాల పదవ తరగతి విద్యార్థులు అధిక ఉత్తీర్ణత సాధించడానికి ప్రత్యేక తరగతులు అవసరం అని అందుకే ప్రత్యేక తరగతులను ప్రతి రోజు మరియు



ఆదివారం సెలవు దినం రోజున కూడా తరగతులు నిర్వహిస్తున్నాం అని పాఠశాల హెచ్, ఎం రామకృష్ణ తెలిపారు,తరగతిలో వెనుక బడ్డ విద్యార్థుల మీద ప్రత్యేక దృష్టి సారించి వారిని వంద శాతం ఉత్తీర్ణత సాధించే విధంగా తయారు చేయడం జరుగుతుందని చెప్పారు, ప్రతి విద్యార్థి తమకు ప్రత్యేకమే అని అన్నారు, మార్చి పదిహేడవ తేదీన పబ్లిక్ పరీక్షలు మొదలవుతాయని అన్నారు,ఈ ప్రత్యేక తరగతులకు పదవ తరగతి విద్యార్థులు అరవై ఒక్క మంది హాజరవుతున్నారు,ప్రత్యేక తరగతులకు హాజరయ్యే విద్యార్థులకు మధ్యాన్నం భోజనం, జావ ఇస్తున్నట్లు చెప్పారు,

## దాతృత్వం కలిగిన కుటుంబానికి ధన్యవాదాలు



బాపట్ల జిల్లా :-(జనం రిపోర్టర్ ):దాతృత్వం కలిగిన ఒక మంచి కుటుంబం ఉదయ్ కిరణ్ కుటుంబం అని కర్లపాలెం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ ఇన కొల్లు పోలీసు రావు అన్నారు.ఇటీవల కాలంలో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో బాపట్ల జిల్లా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సహకారంతో నిర్వహించిన రక్తదాన శిబిరంలో ఈ దంపతులు ఇద్దరు ఆదర్శంగా నిలిచారు ఇద్దరు కూడా రక్త దానం చేసి ఆపదలో ఉన్న వారికి తమ వంతు సహకారం అందించినందుకు గాను వారి ఇద్దరినీ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ కర్లపాలెం సబ్ బ్రాంచ్ సన్మానించి వారికి సర్టిఫికెట్ను అందించడమైనది.ఈ సందర్భంగా పోలీసు రావు మాట్లాడుతూ మానవ జీవితంలో సేవా దృక్పదము ఎంతో ముఖ్యమన్నారు. సేవా దృక్పథం కలిగిన ఈ ఏం.ఉదయ్ కిరణ్. ప్రశాంత్ దంపతులు ఆదర్శ కుటుంబానికి నిదర్శనం అన్నారు. ఈ కార్యక్రమంలో కర్లపాలెం ఇండియన్ కాస్ సొసైటీ వైస్ చైర్మన్ ఎం పరమానంద కుమార్. సభ్యులు గం పాల వెంకటరెడ్డి. సురేంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగ్ రక్షక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శ్రీ రామ్ గారి పుట్టినరోజు సందర్భంగా ఆశ్రమంలో భోజనం పంపిణీ



పొదిలి(జనం రిపోర్టర్ ):రాజమండ్రి వాస్తవ్యులు, జాబ్స్ జాబ్స్ గ్రూప్ ఫౌండర్ శ్రీ రామ్ గారి పుట్టినరోజు సందర్భంగా వారు ఫౌండేషన్ కి అందిస్తున్న సహకారానికి కృతజ్ఞతలతో వారి పేరు మీద నలుగురికి భోజనం అందువలన మంచి ఉద్దేశంతో హోప్స్ హెల్పింగ్ హాండ్స్ ఫౌండేషన్ వారు దివ్యాంగ్ రక్షక్ ఫౌండేషన్ గారికి ఈరోజు భోజనం పంపిణీ ఏర్పాటు చేయడం జరిగింది ఈ భోజనాన్ని ఈరోజు హోప్ హెల్పింగ్ హాండ్స్ ఫౌండేషన్ మరియు దివ్యాంగ్ రక్షక్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో పొదిలి రాజీవ్ నగర్ కాలనీలో ఉన్న నవ్యాంధ్ర దివ్యాంగుల సేవా సమితి వృద్ధాశ్రమంలో ఉన్న వృద్ధులకు భోజనం పంపిణీ ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఫౌండర్ నరసింహారావు, ఆంజనేయులు, రాధా, బ్రహ్మ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఎకరాకు సాగునీరు ప్రతి గ్రామానికి త్రాగునీటి సాధనకై ఫిబ్రవరి 22 నుండి 24 వరకు కడపనగరంలోజరుగు రాయలసీమ నెల్లూరు ప్రకాశం జిల్లాల ప్రాజెక్టులు

### మహాసభ ను జయప్రదం చేయండి డి చిన్నప్ప యాదవ్



సింగనమల(జనం రిపోర్టర్ ):ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం అనంతపురముజిల్లాఅధ్యక్షులుఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో సింగనమల మండల కేంద్రంలోని సిపిఐ కార్యాలయంలో ప్రాజెక్టుల మహాసభ కరపత్రాలు విడుదల చేయడం జరిగినది. ఈ సందర్భంగా జిల్లా రైతు సంఘం అధ్యక్షులు డి చిన్నప్ప యాదవ్ మాట్లాడుతూ,కరువు వలసలు ఆత్మహత్యలకు నిలయంగా మారిన రాయలసీమ శాశ్వతవిముక్తికి పెండింగ్లో ఉన్న ప్రాజెక్టులు పంట కాలువలకు పూర్తిగా నిధులు నీటి వివాదాలకు శాశ్వత పరిష్కారం ,నికర జలాలు కేటాయించి ప్రతి గ్రామ పట్టణానికి త్రాగునీరు ప్రతిఎకరాకుసాగునీరు, సాధించాలన్న లక్ష్యంతో మరో మారు ఉద్యమానికిసన్నద్ధం చేసేందుకు కడపలో జరుగు రాయలసీమ, నెల్లూరు, ప్రకాశం, ప్రాజెక్టుల మహా సభను జయప్రదం చేయాలని కరువు సీమకు కృష్ణ జలాలే ఏకైక శరణ్యమని గతంలోనే రైతు సంఘాలు కమ్యూనిస్టు పార్టీలు పోరాటాలు చేశాయని ఆ పోరాటాల ఫలితంగా హంద్రీనీవా ,గాలేరు ,నగరి, ప్రాజెక్టులను తీసుకొని వచ్చారని కానీ నేటికీ ఈ ప్రాజెక్టులను పూర్తి చేయకుండా కాలయాపన చేస్తున్నారని, రాష్ట్రంలో రాయలసీమ పేరు చెప్పి అన్ని ప్రాజెక్టుల ను పూర్తి చేస్తున్నామన్నారు గాని రాయలసీమలో ఉండే ఎండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేయలేదన్నారు వరుస కరువుతో ఇబ్బందులు పడుతూ వేసిన పంటలు పండక అప్పులు ఊబిలో కూరుకుపోయి రైతులు ఆత్మహత్యలు, ఆకలి చావుల, వలసలకు నిలయమైనఅనంతపురం జిల్లాలో 3,45, లక్షల ఎకరాలకు సాగునీరు అందించే హంద్రీనీవా ప్రాజెక్టును నిర్వీర్యంచేసే ప్రయత్నం చేస్తున్నారని కాలువను 10వేల క్యూసెక్కులకు పెంచి సాగు భూములకు నీరు ఇవ్వకుండా ఇప్పుడు 2వ దశ కాలువకు లైనింగ్ చేయడానికి పూనుకున్నారని కాలువకు లైనింగ్ చేస్తే జిల్లా రైతులమెడకు ఉరితాడు బిగించినట్లు అవుతుందన్నారు హంద్రీనీవా కాలవను వెడల్పు చేసి ఆయకట్టుకు నీరు ఇవ్వాలని ఉద్యమించ డానికి అలాగే రాయలసీమ జిల్లాలో ఉన్న అన్ని సాగు నీటి ప్రాజెక్టులను పూర్తి చేసి ప్రతి ఎకరాకు సాగునీరు ప్రతి గ్రామానికి త్రాగునీరు అందించే వరకు ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం పోరాటాలను నిర్వహించటానికి ఈ ప్రాజెక్టుల మహాసభ ను జయప్రదం చేయాలని ఈ మహాసభకు అధిక సంఖ్యలోరైతులు,రైతుకూలీలుకౌలురైతులు పాల్గొని జయప్రదం చేయాలనిపిలుపునివ్వడమైనది.ఈ కార్యక్రమములో సింగనమల నియోజకవర్గ రైతు సంఘం అధ్యక్షులు మధు యాదవ్ ,సింగనమల చేనేత కార్మిక సంఘం మండల కార్యదర్శి చేనేత మధు, సిపిఐ సీనియర్ నాయకులు వెంకటరెడ్డి, రైతు సంఘం మండల అధ్యక్షులు మందల బయన్న, రైతులు రామాంజనేయులు, కోనప్ప, ఆంజనేయులు ,రాజు, కుల్లాయప్ప,తదితరులు పాల్గొన్నారు,

## నార్పల సర్వజన ఆస్పత్రి ఆవరణ మందుబాబుల ఆశ్రయంగా రోగులకు తీవ్ర అసౌకర్యం.




నార్పల,(జనం రిపోర్టర్ ):నార్పల మండలంలోని ప్రభుత్వ సర్వజన ఆస్పత్రి పరిసరాలు మందుబాబుల ఆవర్తనంతో అసౌకర్యానికి గురవుతున్నాయి.చికిత్స కోసం ఆసుపత్రికి వచ్చే రోగులు,వారి కుటుంబ సభ్యులు రోజూ ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు.ప్రతిరోజూ ఆసుపత్రి ఆవరణలో చెట్ల కింద మందుబాబులు గుంపులుగా కూర్చొని మద్యం సేవిస్తూ,ఆసుపత్రి శుభ్రతను దెబ్బతీస్తూ, అక్కడికి వచ్చే రోగులకు అసౌకర్యం కలిగిస్తున్నారు. వీరి తీరుతో మహిళలు, వృద్ధులు ఆసుపత్రికి రావడానికే భయపడే స్థితి ఏర్పడింది.స్థానికులు అనేకసార్లు ఈ సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లినా,ఇప్పటివరకు సరైన చర్యలు తీసు కోలేదని ఆరోపిస్తున్నారు. మందుబాబులను తరిమివేయాలని చేసిన హెచ్చరికలు కేవలం మాటలకే పరిమిత మయ్యాయి.పైగా అధికారుల హెచ్చరికలను లెక్కచేయకుండా,"పచ్చని చెట్ల కింద కూర్చున్నాం,మీ ఆస్తి ఏమైనా





నా ?" మా ఇష్టం? "అంటూ మందుబాబులే స్థానికులను బెదిరిస్తున్నారని కాలనీవాసులు అంటున్నారు.ఈ సమస్యను తీవ్రంగా పరిగణించి,ఆసుపత్రి ప్రాంగణాన్ని శుభ్రంగా ఉంచేందుకు తక్షణమే పోలీసులు,అధికారులు కలుగజేసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.లేకపోతే, స్వయంగా కార్యాచరణకు దిగుతామని హెచ్చరిస్తున్నారు.అధికారుల నిర్లక్ష్య ధోరణి వల్ల ఆసుపత్రికి వచ్చే రోగులు మానసికంగా, భౌతికంగా ఇబ్బందులు పడుతున్నారు.శాంతి భద్రతలు కాపాడేందుకు అధికారులు,పోలీసులు వెంటనే జోక్యం చేసుకోవాల్సిన అవసరం ఉంది.లేదంటే,ప్రజలు స్వయంగా పరిష్కారం కోసం మార్గాలు అన్వేషించాల్సిన పరిస్థితి వస్తుందనే భయాందోళన వ్యక్తం చేస్తున్నారు.

## దళిత విద్యార్థి చేతులు నరికేసిన నిందితులను బహిరంగ ఉరి తియ్యాలని డిమాండ్ చేసిన దళిత సంఘాల నాయకులు



పెగడపల్లి (జనం రిపోర్టర్ ):పెగడపల్లి మండల కేంద్రంలో దళిత సంఘాల ఆధ్వర్యంలో తమిళనాడులోని శివగంగ జిల్లాలో బుల్లెట్ బండి నడిపాడని దళితవర్గానికి చెందిన అయ్యస్వామి అనే డిగ్రీ విద్యార్థిని అదే ప్రభుత్వ కళాశాలకు సంబంధించిన అగ్రవర్ణాలకు చెందిన ముగ్గురు విద్యార్థులు అయ్యస్వామివి రెండు చేతులు నరికివేసిన సంఘటనలో నిందితులు ముగ్గురిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు ఈ సమావేశంలో డి.హెచ్.పి.ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఇరుగురాల భూమేశ్వర్,ఎమ్మార్పిస్ సీనియర్ నాయకులు దీకొండ మహేందర్, శ్రీరాం అంజయ్య,డి.హెచ్.పి.ఎస్ మండల అధ్యక్షులు బొమ్మెన పురుషోత్తం,అంబేద్కర్ సంఘం అధ్యక్షులు బాలే అంజయ్య,బీసీ నాయకులు బొడ్డు రమేష్, తడగొండ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## న్యాయం జరగడం లేదని సెల్ టవర్ ఎక్కిన సైదాపూర్ వాసి



శంకరపట్నం (జనం రిపోర్టర్ ):సైదాపూర్ మండలం ఎస్సై కేసును పట్టించుకోవడంలేదని ఆరోపిస్తూ కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండలం ఎక్లాస్పూర్ గ్రామానికి చెందిన దుర్గం కొమురయ్య కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలం కేశవపట్నం గ్రామంలోని సెల్ టవర్ ఎక్కాడు. అది గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించగా కేశవపట్నం పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని కొమురయ్యను సెల్ టవర్ దింపి వివరాలు అడగగా తన భార్యను తన తమ్ముడు కొట్టడంతో మనస్థాపానికి గురైన తన భార్య క్రిమిసంహారక మందు తాగిఆసుపత్రిలో చికిత్స పొంది నిన్ననే డిశ్చార్జ్ అయ్యారని ఆరోపించారు . తన ఇంటిపై కప్పు తీసి ధ్వంసం చేశాడని చెప్పాడు. ఈ ఘటనపై తన తమ్మునిపై సైదాపూర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినా న్యాయం జరగలేదంటూ సెల్ టవర్ ఎక్కి నిరసన తెలిపారు.తన భార్య తో పాటు తన పై దాడి చేసిన వ్యక్తి పై చర్యలు తీసుకోవాలని పోలీసు కమిషనర్కు పిర్యాదు చేసిన న్యాయం జరగలేదంటూ ఆరోపించారు. శంకరపట్నం బ్లూ కోర్టు పోలీసులు ఆ వ్యక్తికి న్యాయం చేస్తామని చెప్పి వెంట తీసుకెల్లారు.

## కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించండి ఇప్ప శ్రీనివాస్ రెడ్డి



రామడుగు(జనం రిపోర్టర్ ): రానున్న కరీంనగర్,అదిలాబాద్,నిజామాబాద్,మెదక్ పట్టభద్రుల ఎన్నికల్లో కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి వూట్కూరి నరేందర్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని చొప్పదండి పట్టణ కేంద్రంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు.కార్యక్రమంలో మార్కెట్ ఛైర్మన్ కొత్తూరు మహేష్, పట్టణ అధ్యక్షుడు నిజానపురం చందు, మాజీ కౌన్సిలర్లు కొట్టె అశోక్, పెరుమాండ్ల గంగయ్య గౌడ్, నాయకులు గుర్రం రమేష్ గౌడ్, కడారి శంకర్, మావురపు రాములు, దూస కైలాసపతి, గుంటి స్వరూప, యామ తిరుపతి, పాలూరు ప్రసాద్, ఎండీ రజాక్, కొట్టె చందు, మహ్మద్ చాంద్ పాషా, చీకట్ల గంగరాజు, కళ్యాణపు శ్రీనివాస్, గుండేటి విజయ్, రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకృష్ణ యాదవ సంఘం అధ్యక్షులుగా జింక రవి యాదవ్ ఎన్నిక





అమరచింత వనపర్తి ప్రతినిధి (జనం రిపోర్టర్ ):అమరచింత మునిసిపాలిటీ కేంద్రంలోని శ్రీకృష్ణ నగర్ లో శ్రీకృష్ణ యాదవ సంఘం నూతన కమిటీ ఎన్నిక రసవత్తరంగా కొనసాగింది. శనివారం రాత్రి అధ్యక్ష పదవికి ముగ్గురు పోటీ పడగా తీవ్ర ఉత్కంఠ నెలకొంది. దీంతో సభ్యులు ఓటింగును ప్రతిపాదించారు. సభ్యులు ఓటింగ్ లో పాల్గొనగా జింక రవి యాదవ్ కు 121 ఓట్లు వచ్చాయి. సమీప వ్యక్తిపై ఆయన విజయం సాధించారు. దీంతో కొత్త అధ్యక్షులుగా జింక రవి యాదవ్ ఎన్నికైనట్లు ప్రకటించారు. అధ్యక్షులు జింక రవి యాదవ్, ఉపాధ్యక్షులు మధుగని విష్ణువర్ధన్ యాదవ్, ప్రధాన కార్యదర్శి పి రాజు యాదవ్, సహాయ కార్యదర్శి డి నరసింహ యాదవ్, అంబటి రవి యాదవ్, కోశాధికారి కప్పల నాగరాజ్, తో పాటు కమిటీ సభ్యులు రాము యాదవ్, పాశం లక్ష్మీ యాదవ్, బాలరాజు యాదవ్, వాటర్ శ్రీనివాస్ యాదవ్, గొల్ల బాబు, మేడపల్లి రఘు యాదవ్, సైకిల్ వెంకటేష్ యాదవ్ ఎన్నికయ్యారు. అనంతరం జింక రవి యాదవ్ కమిటీ సభ్యులను కాలువ పూలమానాలతో సన్మానించారు.చడంతో వారు ఒకసారి చుట్టం చూపుగా వచ్చి వెళ్లారు. రెండు మూడు రోజుల్లో వీటిని ఉపయోగంలోకి తీసుకు వస్తామని హామీ ఇచ్చి వెళ్లి పది రోజులు దాటిపోవడంతో గ్రీనరీ అధికారులు మరుక్షణంలోనే దీని మాట మరచి ఉంటారన్న అభిప్రాయం కాలనీవాసులు వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా రామచంద్రపురం మున్సిపల్ కమిషనర్, ఇంకా ఉన్నతాధికా రులు టిడ్కో కాలనీ పై సవతి తల్లి ప్రేమను విడనాడి కొత్తగా మనుగడలోకి వచ్చిన ఈ కాలనీ సమస్యలపై స్పందించాలని, కొత్తూరు టిడ్కో గృహ సముదాయానికి ప్రత్యేక సదుపాయాలు ఏర్పాటు చేసి మెరుగుపరచాలని, తద్వారా అధికారులు తమ చిత్తశుద్ధిని రుజువు చేసుకోవాలని కాలనీవాసులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## సయ్యద్ షా రాజావలి దర్గాను దర్శించుకున్న కృష్ణ మహేష్ బాబు ప్రజాసేవ జాతీయ అధ్యక్షులు ఖాదర్ గోరి

### దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేసిన ఖాదర్ గోరి

### 20 ఏళ్లుగా దర్గా వద్ద అన్నదానం

### మానసిక వికలాంగులకు ఆర్థిక సహాయం అందజేసిన ఘోరీ





అమరచింత వనపర్తి ప్రతినిధి (జనం రిపోర్టర్ ):అమరచింత మునిసిపాలిటీ కేంద్రంలో గత మూడు రోజులుగా జరుగుతున్న సయ్యద్ షా రాజావలి దర్గా ఉర్సు ఉత్సవాలకు సూపర్ స్టార్ కృష్ణ మహేష్ ప్రజాసేన జాతీయ అధ్యక్షులు ఖాదర్ గోరి ఆదివారం హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన దర్గాలో చద్దర్ సమర్పించారు. దర్గాలో ఆయన మిత్రబృందం,



స్థానిక దర్గా కమిటీ సభ్యులతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం ఆయన 20 సంవత్సరాలుగా దర్గా వద్ద చేపడుతున్న అన్నదాన కార్యక్రమంలో భాగంగా 2000 మంది భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 20



సంవత్సరాల క్రితం ఈ దర్గాను దర్శించుకోవడం వల్ల తనకు ఎంతో మంచి జరిగిందని అన్నారు ఎంతో మహిమగల ఇద్దరు నేనెప్పుడూ మరిచిపోనని ఖాదర్గోరి అన్నారు. దర్గా అభివృద్ధి కోసం కట్టుబడి ఉండాలని వచ్చే సంవత్సరం దర్గా చుట్టూ ప్రహరీ గోడ నిర్మించేందుకు పనులు ప్రారంభిస్తామని తెలిపారు.. కొంతమంది



మానసిక వికలాంగులకు ఆయన ఆర్థిక సహాయం అందజేశారు. ఖాదర్ కోరి చేస్తున్న సేవలను దర్గా కమిటీ సభ్యులు కొనియాడారు. ఖాదర్ గోరిని ముస్లిం మైనార్టీ కమిటీ సభ్యులు శాలువా పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఖాదర్ కోరి మిత్రబృందం యన్మనగండ్ల లక్ష్మణ్, రాయికల్ సమ్మద్, హైదరాబాద్ నాగకృష్ణ, అమరచింత ముస్లిం కమిటీ అధ్యక్షులు అయుబు ఖాన్, ఎండి రఫీ, ఖాజా హుస్సేన్, రఫీ, షాకీర్ ,మహమూద్ కాజా,తో పాటు పలువురు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఐచర్ ఢీకొని వ్యక్తి మృతి



సింగనమల మండలం,(జనం రిపోర్టర్ ): మండల పరిధిలోని నిదనవాడ గ్రామానికి చెందిన తప్పేట లక్ష్మీనారాయణ 40 సంవత్సరాలు ఆదివారం తెల్లవారుజామున ఆటోలో ఏనుముని తీసుకొని అనంతపురం వెళుతుండగా గార్లదిన్నె మండలం కణంపల్లి రాందాస్ పేట మధ్య ఐచర్ ఢీకొని అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది ఆయనకు ఇద్దరు కూతుర్లు ,ఒక కొడుకు భార్య ఉన్నారు కుటుంబ పెద్దను కోల్పోవడంతో ఆ ఇంట్లో విషాదఛాయలు అలముకున్నాయి నిదన వాడ గ్రామంశోకసముద్రంగా మారింది భర్త చనిపోవడంతో భార్య రోదనలు మిన్నంటాయి పిల్లల అర్ధనాదాలు పలువురిని కంటతడి పెట్టించాయి మంచి వ్యక్తి అందర్నీ ఆప్యాయతగా పలకరించే వ్యక్తి అలాంటి వ్యక్తి మన మధ్య లేకపోవడం చాలా బాధాకరమని గ్రామస్తులు వాపోయారు ప్రభుత్వం ఆ కుటుంబానికి ఆర్థిక సహాయం అందించి ఆ కుటుంబం ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు

## పౌరునికి ఆధార్ నెంబర్ లాగా ప్రతి విద్యార్థికి ఏ.పి.ఏ.ఆర్ నెంబర్ కేటాయించాలి ...

### ఏ.పి.ఏ.ఆర్ నెంబర్ పై సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష...



రామగుండం:(జనం రిపోర్టర్ ):రామగుండం:ఫిబ్రవరి 16. దేశంలో ప్రవృత్తి ఆధార్ నెంబర్ ఎంత ముఖ్యమో, ఒక విద్యార్థికి ఏ.పి.ఏ.ఆర్ నెంబర్ అంతే ముఖ్యమని, జిల్లాలో ప్రతి విద్యార్థికి ఏ.పి.ఏ.ఆర్ నెంబర్ జనరేట్ చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శనివారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ఏ.పి.ఏ.ఆర్ నెంబర్ కార్యక్రమం పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, ఆటోమేటెడ్ పర్మినెంట్ అకౌంట్ రిజిస్ట్రీ (ఏ.పి.ఏ.ఆర్ ) నెంబర్ ద్వారా విద్యార్థులకు సంబంధించిన విద్యార్హత సర్టిఫికెట్లు ఆన్ లైన్ లో భద్రపర్చడం జరుగుతుందని, విద్యార్థులకు సంబంధించిన సమగ్ర రికార్డులు ఇందులో అందుబాటులో ఉంటాయని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## అబ్దుల్ కలాం చారిటబుల్ ట్రస్ట్ క్రికెట్ టోర్నమెంట్స్ లో గెలుపొందిన వారికి బహుమతులు ప్రధానం చేసిన రామగుండం -ఎమ్మెల్యే రాజు ఠాగూర్...



రామగుండం:(జనం రిపోర్టర్ ):రామగుండం:ఫిబ్రవరి 16. పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం టి టి ఎస్ గ్రౌండ్లో ఏపీజే అబ్దుల్ కలాం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రామగుండం నియోజకవర్గం స్థాయి క్రికెట్ టోర్నమెంట్స్ నిర్వహించడం జరిగింది. దానిలో భాగంగానే టోర్నమెంట్స్ ముగించడంతో తుది పోరులో ప్రథమ బహుమతి విలేజ్ అంతర్గం టీం, ద్వితీయ బహుమతి రామగుండం రైల్వే స్టేషన్ టీం గెలుపొందడం జరిగింది. అనంతరం ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చిన రామగుండం ఎమ్మెల్యే రాజు ఠాగూర్ బహుమతులు ప్రధానం చేయడం జరిగింది. అనంతరం అబ్దుల్ కలాం చారిటబుల్ ట్రస్ట్ నూతనంగా ప్రవేశపెట్టిన సేవా కార్యక్రమంలో నిరుపేద మహిళల వివాహానికి పుస్తెలు, మట్టెలు బ్రాహ్మణపల్లి గ్రామపంచాయతీ లో గల లంబాడి తండాలోని ఇస్లావత్ కళావతి కూతురు నిరుపేద మహిళ వివాహము ఈనెల 23వ తారీఖున ఉండటం వలన వివాహానికి పూస్తే,మట్టెలు ట్రస్టు ఆధ్వర్యంలో పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో అబ్దుల్ కలాం ట్రస్ట్ చైర్మన్ రవి నాయక్, ఉపాధ్యక్షులు గరిమిళ్ల సాయికిరణ్, ప్రధాన కార్యదర్శి ఎనగందుల శ్రీకాంత్, ఆర్గనైజర్ సెక్రెటరీ కోళ ప్రణీత్ గౌడ్, కమిటీ సభ్యులు మాడ శ్రీకాంత్ రెడ్డి, యువకులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## శ్రీ ఆంజనేయ స్వామి తీర్థ మహోత్సవం



కంటకాపల్లి గ్రామంలో కంటకాపల్లి గ్రామంలో ఆదివారం శ్రీ ఆంజనేయ స్వామి వారి తీర్థ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఉదయం నుండి గ్రామ సర్పంచ్ మదిన లక్ష్మి అప్పల రమణ దంపతులు ఆధ్వర్యంలో ను మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు తూరుబిల్లి ఆనంద్ మరియు గ్రామ ప్రజల ఆధ్వర్యంలో స్వామివారికి ధూప దీప నైవేద్యాలతో పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. స్వామివారికి అతి ప్రీతిపరమైన తమలపాకులు, వడలను భక్తులు అధిక సంఖ్యలో స్వామివారికి సమర్పించారు. సాయంత్రం 6 గంటలకు సాంప్రదాయ దుస్తుల్లో డాన్స్ బేబీ డాన్స్ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని గ్రామ సర్పంచ్ మదీనా లక్ష్మి అప్పల రమణ దంపతులు, తూరుబిల్లి ఆనంద్ మరియు ఉత్సవ కమిటీ సభ్యులు ఈ సందర్భంగా తెలియజేశారు.

## డీసెంట్ మొబైల్ షాప్ ను ప్రారంభించిన తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్..!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి(జనం రిపోర్టర్ ):వికారాబాద్ పట్టణంలోని అలంపల్లి మెయిన్ రోడ్ లో వికారాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ మైనారిటీ సెల్ ప్రెసిడెంట్ సర్ఫరాజ్ నూతనంగా ఏర్పాటుచేసిన డీసెంట్ మొబైల్ షాప్ ను ప్రారంభించిన తెలంగాణ రాష్ట్ర శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ ఈ కార్యక్రమంలో స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ తో పాటు వికారాబాద్ మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ చిగుళ్లపల్లి మంజుల రమేష్ , కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అర్ధ సుధాకర్ రెడ్డి , మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ చిగుళ్లపల్లి రమేష్ కుమార్ , మొబైల్ షాప్ నిర్వాహకులు సర్ఫరాజ్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నూతన శ్రీ ఆంజనేయస్వామి దేవాలయం నిర్మాణానికి 50 వేల రూపాయలు విరాళం



గుడిబండ (జనం రిపోర్టర్ ):మండలంలోని చిగతుర్పి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ ఆంజనేయస్వామి దేవాలయం నిర్మాణానికి హనుమంతేగౌడ్ 50వేల రూపాయలను ఆలయ కమిటీ సభ్యులకు అందించారు.ఈ కార్యక్రమంలో నారాయణప్ప,రంగప్ప, భోజరాజు, తిమ్మన్న,ప్రకాష్,పిజె,క్రిష్ణమూర్తి, నింగయ్య,హనుమంతరాయప్ప, మంజునాథ్,లక్ష్మీనరసప్ప, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశ్రీ సేవాలాల్ మహారాజ్ 286వ. జయంతి ఉత్సవాల కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న శాసనసభ్యులు రాజ్ ఠాగూర్...





రామగుండం:(జనం రిపోర్టర్ ):రామగుండం:ఫిబ్రవరి 16. గోదావరిఖని గాంధీ నగర్ లో ఫారెస్ట్ డీజీఎం కర్ణ ఆధ్వర్యంలో సింగరేణి గిరిజన ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆహ్వానం మేరకు, సద్గురు సంత్ శ్రీ శ్రీ సేవాలాల్ మహారాజ్ 20086వ. జయంతి ఉత్సవాల కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న పెద్దపెల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, రామగుండం నియోజకవర్గ శాసనసభ్యులు రాజ్ ఠాగూర్.అనంతరం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ మాట్లాడుతూ, మహారాజ్ జయంతి సందర్భంగా పెద్దపల్లి జిల్లాలో రామగుండం నియోజకవర్గం లో అనేక ప్రాంతాల్లో బంజారా కుల బాంధవులు అందరూ కూడా ఘనంగా ఈ యొక్క తీహార్ను చేసుకుంటున్నారు. సింగరేణి వ్యవస్థలో దాదాపుగా 500 మందితో ఈ జన్మదినా వేడుకలు జరుగుతా ఉన్నాయి.బంజారా కుల బాంధవుల సంక్షేమం కోసం కార్యాలయం ఏర్పాటు చేసుకొని నడిపిస్తున్నందుకు ప్రతి ఒక్కరికి శు భాకాంక్షలు తెలియజేస్తున్న యావత్ బంజారా బంధువు మిత్రులకు అందరికీ కూడా సేవాలాల్ జన్మదిన పండుగ శుభాకాంక్షలు



తెలిపారు.ఈ ప్రాంతం బాగుండాలి సుఖ సంతోషాలతో ఉండాలని అభివృద్ధి చెందాలి ఈ రాష్ట్రం బాగుండాలని, అదే మాదిరిగా ప్రతి ఒక్కరి జీవితంలో సుఖసంతోషాలు ఆ దేవుడు కల్పించాలని కోరుతూ, ఇవాళ బంజారా కుల బాంధవులు అందరు కూడా భారత దేశంలో ఒకప్పుడు వెనుకబడ్డవారు ఈరోజు అత్యున్నత స్థాయిలో చాలా గొప్పగా చదువుకొని, మంచి స్థానాలలో ఉన్నటువంటి ఉన్నత స్థాయికి చేరుకున్నటువంటి వాళ్లు కూడా మన బంజారా కుల బాంధవులు ఇంకా ఉన్నంత స్థాయికి ఎదగాలి ఈ సమాజంలో ఎవరైతే బాధ్యత కలిగిన వాళ్లు ఉన్నారో బంజారా కుల బంధువులకు తోడుగా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అని అన్నారు. ఈ కార్యక్రమంలో సింగరేణి గిరిజన ఉద్యోగులు, కాంగ్రెస్ పార్టీ మాజీ కార్పొరేటర్లు, సీనియర్ నాయకులు,వివిధ విభాగాల అధ్యక్షులు, తదితరులు ఉన్నారు.

## ఇంటిని,సామాన్లు మారుస్తున్న ఇంటి యజమాని..! పోయిన ఇంటి లింక్ డాక్యుమెంట్స్..!



| | | | | | |
|---|---|---|---|---|---|
| | VASU [S] MUNICIPAL ROAD [E]: OPEN PLOT OF KRISHNA [W]: HOUSE OF SATHAIAH Link Doct: 6375/2018 Book-1 of SRO 1506 | (P) 27-12-2023 | RECONVEYANCE DEED OR Mkt.Value:Rs. 552500 Cons.Value:Rs. 300000 | 2.(RE)MURALI KRISHNA | 3918/2023 [1] of SRO TANDUR(1506) |
| 3/6 | VILL/COL: TANDUR (M)/RESIDENTIAL LOCALITY W-B: 1-3 HOUSE: 1-3-76 EXTENT: 65SQ.Yds BUILT: 585SQ. FT Boundaries: [N]: HOUSE AND OPEN PLOT OF VASU [S] MUNICIPAL ROAD [E]: OPEN PLOT OF KRISHNA [W]: HOUSE OF SATHAIAH Link Doct: 3283/2010 Book-1 of SRO 1506 | (R) 22-09-2018 (E) 20-09-2018 (P) 22-09-2018 | 0208 Deposit of Title Deeds Mkt.Value:Rs. 319800 Cons.Value:Rs. 300000 | 1.(MR)MURALI KRISHNA 2.(ME)M/S FIVE STAR BUSINESS FINANCE LIMITED | 0/0 6375/2018 [1] of SRO TANDUR(1506) |
| 4/6 | VILL/COL: TANDUR (M)/RESIDENTIAL LOCALITY W-B: 1-3 HOUSE: 1-3-76 EXTENT: 65SQ.Yds BUILT: 585SQ. FT Boundaries: [N]: HOUSE & OPEN PLOT OF VASU [S] MUNCIPAL ROAD [E]: OPEN PLOT OF KRISHNA [W]: HOUSE OF SATHAIAH Link Doct: 262/2003 Book-1 of SRO 1506 Link Doct: 392/2000 Book-1 of SRO 1506 | (R) 28-10-2010 (E) 27-10-2010 (P) 28-10-2010 | 0101 Sale Deed Mkt.Value:Rs. 240500 Cons.Value:Rs. 241000 | 1.(EX)N.GEETA 2.(CL)MURALI KRISHNA | 0/0 CD_Volume: 162 3283/2010 [@] of SRO TANDUR(1506) |
| 5/6 | VILL/COL: TANDUR (M)/Indira Nagar Budigejangam W-B: 1-3 HOUSE: 1-3-76 EXTENT: 65SQ.Yds BUILT: 585SQ. FT Boundaries: [N]: HOUSE & OPEN PLOT OF VASU [S] MUNICIPAL ROAD [E]: OPEN PLOT OF KRISHNA [W]: HOUSE OF SATHAIAH Link Doct: 392/2000 Book-1 of SRO 1506 | (R) 05-02-2003 (E) 05-02-2003 (P) 05-02-2003 | 0101 Sale Deed Mkt.Value:Rs. 139100 Cons.Value:Rs. 140000 | 1.(EX)KOTHAHPALLY BASWALINGAM 2.(CL)N.GEETHA | 0/0 CD_Volume: 105 262/2003 [@] of SRO TANDUR(1506) |
| 6/6 | VILL/COL: TANDUR W-B: 1-3 HOUSE:, 7-3-76, EXTENT: , 65.000 Y, Boundaries: [N]: HOUSE OF VASU [S] ROAD [E]: OPEN PLACE OF VENDOR [W]: HOUSE OF SATTAIAH | (R) 25-01-2000 (E) 25-01-2000 (P) 25-01-2000 | 5A SALE Mkt.Value:Rs. 117000 Cons.Value:Rs. 117000 | 1.(E)KRISHNA 2.(C)K.BASWA LINGAM | 498/469 392/2000 [@] of SRO TANDUR(1506) |

Note
This Report is for Information only.

వికారాబాద్ జిల్లా ప్రతినిధి : తాండూర్ (జనం రిపోర్టర్ ):తాండూర్ మున్సిపల్ పట్టణ ప్రాంతంలోని ఇంద్రనగర్ కాలనీలో నివాసమున్నటువంటిలో ఇంటిని,వస్తువులు మారుస్తున్న సమయంలో తమ ఇంటికి సంబందించిన లింక్ పత్రాలు ఎక్కడో పోయాయని సొల్లెటి నర్సింహా చారి అన్నారు.ఆయన ఓ ప్రకటనలో సోల్లెటి నర్సింహా చారి (50)తండ్రి చంద్రయ్య చారి వృత్తి కంసాలి(ఆవుసుల) వికారాబాద్ జిల్లా,తాండూర్ ఇంద్రానగర్ జీవిస్తున్నాను.తమ ఇంటికి సంబంధించిన లింక్ పత్రాలు 392/2000 ఆఫ్ ఎస్ఆర్ఓ 1506 నెంబర్ ఉన్నాయి.తమ ఇంటిని వస్తువులను మారుస్తున్న గత నెల 2వ తేదీ 2025నా సమయంలో లింక్ డాక్యుమెంట్స్ ఎక్కడో పడిపోయాయి.ఎంత వెతికినా కనపడడం లేదని చెప్పారు.ఇట్టి దానిపై నేను పేపర్లో ఇవ్వడం జరుగుతుందన్నారు.

## కాంగ్రెస్ పార్టీ నాయకులు ఓదెల రాజమౌళి సేవా సమితి ఆధ్వర్యంలో చలివేంద్రం ను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్....



రామగుండం(జనం రిపోర్టర్ ):రామగుండం: ఫిబ్రవరి 16. సండే మార్కెట్ లో చిరు వ్యాపారస్తులని కలుస్తూ మరియు వాడ వాడ తిరుగుతూ సమస్యలు అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్.సండే మార్కెట్ లో లైటింగ్స్ ఏర్పాటు చేయాలనీ ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ అధికారులకు ఆదేశాలు చేసారు. సండే మార్కెట్లో ఓదెల రాజమౌళి సేవా సమితి ఆధ్వర్యంలో చలివేంద్ర కేంద్రాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ, చలివేంద్రం కేంద్రం అనేది ప్రజల దహాని తీరుస్తాది కుండలో నీరు తాగడం వల్ల ఆరోగ్యానికి మంచిదని, వివిధ పనుల మీద ప్రజలు వెళ్తా ఉంటారు చలివేంద్రం కేంద్రం ద్వారా చాలామంది ప్రజల దహని తీర్చే వాళ్ళం అవుతాం అని అన్నారు, సండే మార్కెట్లో తిరుగుతూ చిరు వ్యాపారస్తులను కలుస్తూ, వాడ వాడ తిరుగుతూ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులలో విద్యా ప్రమాణాలు పెంచాలి



నందలూరు, (జనం రిపోర్టర్ ):ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు వృత్తి పట్ల అంకితభావం తో పనిచేసి విద్యార్థుల్లో విద్యా ప్రమాణాలు పెంచాలని మండల విద్యాశాఖ అధికారులు 1 మరియు 2 ఎల్.నాగయ్య, సి.ఆర్ అనంత కృష్ణ నందలూరు ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు షేక్ రౌఫ్ భాషా కోరారు. శనివారం స్థానిక నందలూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో సాయంత్రం జరిగిన పాఠశాల క్లస్టర్ స్థాయి కాంప్లెక్స్ సమావేశం లో



పాల్గొన్న ప్రాథమిక మరియు ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుల సమావేశంలో వీరు మాట్లాడుతూ సకాలంలో సిలబస్ పూర్తి చేయాలని, సి మరియు డీ గ్రేడ్ విద్యార్థుల పట్ల శ్రద్ధ చూపాలని, తరగతి గదిలో విరివిగా బోధనా అభ్యసన సామాగ్రి వినియోగించాలని, టెన్త్ క్లాస్ లో వంద శాతం ఉత్తీర్ణత శాతం సాధించాలనే లక్ష్యంతో బోధన చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్ పగడాల భరత్ కుమార్,జి.కృపానందం,సి.వెంకట సుబ్బయ్య, అనంద్, సురేష్, జయం కొండమూర్తి,రామకృష్ణ, సూరే క్రిష్ణయ్య,రహముతున్నిసా, ఆదిల్ తదితరులు పాల్గొన్నారు.

## వెంటాడిన ఆర్థిక ఇబ్బందులు..!! ఆత్మహత్య యత్నానికిపాల్పడిన మాజీ సర్పంచ్..!! బషీరాబాద్ మండలం ఖాసీంపూర్ లో ఘటన..!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి : బషీరాబాద్ (జనం రిపోర్టర్ ): తాండూర్ నియోజకవర్గం లోని బషీరాబాద్ మండల పరిధిలోని కాసిం పూర్ గ్రామ మాజీ సర్పంచ్ కుటుంబ పరిస్థితులు. ఆర్థిక ఇబ్బందులు వెంటాడడంతో గ్రామ మాజీ సర్పంచ్ ఆత్మ యత్నానికి పాల్పడ్డారు. ఈ సంఘటన తాండూర్ నియోజకవర్గం బషీరాబాద్ మండలంలో చోటు చేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం. మండలంలోని కాశీంపూర్ గ్రామంలో గ్రామ సర్పంచిగా వెంకటయ్య పనిచేశారు. పదవీకాలం ముగియడంతో మాజీ సర్పంచిగా మారారు. గత కొన్ని రోజుల నుండి ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్న సందర్భంగా. ఈ క్రమంలో వెంకటయ్య పురుగుల మందు సేవించి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. గమనించిన కుటుంబకులు చికిత్స నిమిత్తం తాండూర్ లోని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రాథమిక చికిత్స అనంతరం మరుగైన వైద్యం కోసం హైదరాబాద్ కు తరలించాలని వైద్యులు సూచించారు. దీంతో కుటుంబ సభ్యులువెంకటయ్యను వికారాబాద్ తరలించారు. ప్రస్తుతం ఆరోగ్యం నిలకడగా ఉన్నప్పటికీ ఆందోళనకరంగా ఉందని కుటుంబకులు తెలిపారు. వెంకటయ్య భార్య మతిస్థిమితంతో బాధపడుతుండగా కుమారుడు కూతురు ఉన్నారు. మరోవైపు వెంకటయ్య గ్రామంలో చేపట్టిన అభివృద్ధి పనులకు అప్పులు తీసుకువచ్చి కాంట్రాక్టు ద్వారా పనులు చేయించినట్లు గ్రామస్తులు తెలిపారు. ఇందుకోసం వెంకటయ్య దాదాపు 10.లక్షల వరకు అప్పులు చేసినట్లు బంధువులు తెలిపారు. చేసిన అప్పులకు ఒత్తిడీలు అధికం కావడంతో పురుగుల మందు సేవించి ఆత్మ అత్య యత్నానికి పాల్పడినట్లు గ్రామస్తులు తెలిపారు.

## ఉపాదిహామి పనిలో అవినీతి తిమింగలాలు ! చోద్యం చూస్తున్న అధికారులు దారి తప్పుతున్న ప్రజాధనం తూతూ మంత్రంగా క్షేత్ర పర్యటనలు చేస్తున్న అధికారులు



శింగనమల నియోజకవర్గం / నార్పల (జనం రిపోర్టర్ ): నార్పల మండల కేంద్రంలో జరుగుతున్న జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భారీగా అవినీతి చోటు చేసుకుంటుంది.దేశంలోని ప్రతి పేదవాడికి ఉపాది కలిగించాలన్న ఉద్దేశ్యంతో భారత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ 2006 వ సంవత్సరంలో నార్పల మండలంలోని బండ్లపల్లి గ్రామంలో జాతీయ గ్రామీణ ఉపాది హామీ పథకాన్ని ప్రారంభించారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఉపాది హామీ పని ద్వారా పేదలందరికీ ఉపాది కల్పించాలన్న మంచి ఉద్దేశ్యంతో అడుగులు వేస్తుంటే, అందుకు భిన్నంగా ఉపాది హామీ పని ద్వారా నార్పల మండలంలోని కేశేపల్లి గ్రామపంచాయతీలో కొత్తగా నియమించబడ్డ క్షేత్ర అధికారి ఉపాధి హామీ పనిలో పని చేసే కూలీల సంఖ్య తక్కువగా ఉన్నప్పటికీ రోజువారి అటెండెన్స్ లో మాత్రం ఎక్కువ మంది కూలీలు హాజరయ్యారని చూపించడం గమనార్హం. ఉపాధి హామీ పని కి వెళ్లడానికి సమయాభావం అనేది ఇక్కడ కనిపించదు. కొంతమంది కూలీలు ఇంటి వద్దనే ఉంటూ కూలికి వెళ్లినట్లు అటెండెన్స్ వేపించుకొని వారి ఖాతాలలోకి డబ్బులు పడగానే అందులో



కొంత భాగం క్షేత్ర అధికారికి ఇవ్వడం మానవాహిక మారిందని కొందరి కూలీల భావన.కొంతమంది అవినీతి తిమింగలాలు పుట్టుకురావడం విశేషం. సంభంధిత అధికారులు పనులు చేపించే వారికి ఎంత అండదండలుగా ఉన్నారంటే క్షేత్ర పర్యటనకు వెళ్లి వారి కళ్ళతో కళ్ళారా చూచినా కూడా చివరికి క్షేత్ర అధికారి కూలీలకు వేసిన అటెండెన్స్ ఫైనల్ అని, ఉపాది హామీ పని ఎలా జరుగుతందంటే వర్క్ కింద ఒకచోట 15 మంది కూలీలు, ఇంకొక చోట 6 మంది కూలీలు, 15 మంది కూలీలు పనిచేస్తే మొత్తం 130 మంది పని చేసినట్లు ఎన్ ఎం ఎస్ అటెండెన్స్ పోర్టల్ లో ఉంటుంది. ప్రశ్నిస్తే మాకు వారు తెలుసు వీరు తెలుసు అని ప్రశ్నించిన వారితో అంటున్నారు. గమ్మత్తైన విషయమేమిటంటే ఎన్ఎంఎంఎస్ పోర్టల్ నందు కూలీల హాజరుకు అసలు సమయపాలనే ఉండకపోవడం విశేషం. అదేమిటని అధికారులను ప్రశ్నిస్తే ఆకాశం వైపు చూస్తుండటం గమనార్హం. వారంలో లక్షల్లో అవినీతి జరుగుతుంటే అధికారులు చోద్యం చూస్తూ ఉండటం విశేషం. అధికారులు క్షేత్ర పర్యటనకు పూతూ మంత్రంగా వెళ్లడం, ఇందులో "ఇచ్చింది తీసుకో వచ్చింది దాచుకో "అన్నట్లు ఉంది సంబంధిత అధికారుల వైఖరి. ప్రజాధనం లక్షల్లో దుర్వినియోగం జరుగుతుంటే అధికారులు మాత్రం "నిమ్మకు నీరెత్తినట్లు" ఉంటున్నారంటే దీనివెనుక రాజకీయ పెద్దలుండారని కూలీలు మల్లగుల్లాలు పడుతున్నారు. ( ఉపాది హామీ పనిలో జరుగుతున్న అవినీతి గురించి పార్ట్ - 2 రేపటి సంచికలో )

జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక



## అధికారిక భాషను ప్రోత్సహించడానికి రామగుండం ఎన్‌టిపిసి లో ఎన్‌బిటి లాంచ్ మొబైల్ హిందీ బుక్ లైబ్రరీ ని ప్రారంభించిన బిజోయ్ కుమార్ సిక్దార్....



రామగుండం:(జనం రిపోర్టర్ ):రామగుండం:ఫిబ్రవరి 16. నేషనల్ బుక్ ట్రస్ట్ (ఎన్‌బిటి) సహకారంతో అధికారిక భాష హిందీ, ఎన్‌టిపిసి లో ప్రమోషన్ పట్ల తన నిబద్ధతను బలోపేతం చేస్తూ, టౌన్‌షిప్‌లోని మొబైల్ హిందీ బుక్ లైబ్రరీని ప్రారంభించారు. ఈ చొరవ హిందీ, తెలుగు, ఇంగ్లీషులో నాణ్యమైన పుస్తకాలను సహేతుకమైన ధరలకు అందుబాటులో ఉంచాలని లక్ష్యంగా పెట్టుకుంది.మొబైల్ లైబ్రరీని యూనియన్లు,సంఘాలు, ఉద్యోగులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల ప్రతినిధుల సమక్షంలో బిజోయ్ కుమార్



సిక్దార్,ఏజిఎం ఎచ్ ఆర్ ప్రారంభించారు. ,ఇది సంఘం నుండి ఉత్సాహభరితమైన ప్రతిస్పందనను ప్రతిబింబిస్తుంది.ఈ చొరవ ఈ ప్రాంతంలోని ప్రతి పాఠశాలకు పుస్తకాలను తీసుకుంటుంది, విద్యార్థులకు విభిన్న శ్రేణి సాహిత్య, విద్యా వనరులకు ప్రాప్యత ఉందని నిర్ధారిస్తుంది. ప్రాంతీయ,ఆంగ్ల భాషా పుస్తకాలతో పాటు హిందీని ప్రోత్సహించడం ద్వారా, ఎన్‌టిపిసి రామగుండం బహుభాషా అభ్యాసం, సాంస్కృతిక సుసంపన్నతను పెంపొందించే ప్రయత్నాలను కొనసాగిస్తోంది.ఈ చొరవ ఎన్ టి పి సి యొక్క సాంఘిక, విద్యా అభివృద్ధికి విస్తృత నిబద్ధతతో అనుసంధానిస్తుంది, జ్ఞానం సమాజంలోని ప్రతి మూలకు చేరుకుంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో సుమారు 100 మంది పాల్గొన్నారు.

## తెలంగాణకు మొదటి శత్రువు బిజెపి సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ




అమరచింత వనపర్తి ప్రతినిధి (జనం రిపోర్టర్ ):తెలంగాణకు మొదటి శత్రువు భారతీయ జనతా పార్టీని బిజెపి రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ స్పష్టం చేశారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శిగా పదవి పదవి పదవి చేపడిన జాన్ వెస్లీ ఆదివారం సిపిఎం పార్టీ ఏర్పాటు చేసిన అభినందన సభకు సొంత గ్రామం అయిన అమరచింత కు వచ్చారు. ఈ సందర్భంగా జాన్ వెస్లీ మాట్లాడుతూ దేశంలో మతోన్మాదం పెరిగిపోవడం పట్ల ఆందోళన వ్యక్తం చేశారు. తెలంగాణకు మొదటి శత్రువు బిజెపి అని ఆయన స్పష్టం చేశారు. ఈ దేశంలో రాష్ట్రంలో బిజెపి ఆగడాలు పెరిగిపోతున్నాయని వాటిని కట్టడి చేయడంలో కమ్యూనిస్టు పార్టీలే ప్రముఖ పాత్ర పోషిస్తాయని అన్నారు. సనాతన ధర్మం పేరిట దేశంలో రాష్ట్రంలో బిజెపి అల్లకల్లోలం సృష్టించేందుకు ప్రయత్నిస్తుందని ఆరోపించారు. పీడిత తాడిత ప్రజల పక్షాన సిపిఎం పార్టీ ఎప్పటికీ ముందుండి పోరాడుతుందని ఆయన అన్నారు. తన సొంత గ్రామంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులు, వామపక్ష పార్టీల నాయకులు తనకు ఘన స్వాగతం పలకడం పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేశారు. మీ స్ఫూర్తితో రాష్ట్రంలో ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటంలో ముందుంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సాగర్, రాష్ట్ర నాయకులు భూపాల్, కిల్లె గోపాల్, జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు, జిల్లా మాజీ కార్యదర్శి ఎండి జబ్బర్ సిపిఎం సీనియర్ నాయకులు మహమూద్ జీఎస్ గోపి అజయ్ వెంకటేష్ ఆర్ ఎన్ రమేష్ తో పాటు సిపిఎం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## జాన్ వెస్లీని సన్మానించిన వామపక్ష వివిధ పార్టీల రాజకీయ నాయకులు



అమరచింత వనపర్తి ప్రతినిధి(జనం రిపోర్టర్ ):సిపిఎం రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నికైన కామ్రేడ్ జాన్ వెస్లీని ఆదివారం అమరచింత మున్సిపాలిటీ కేంద్రంలో ఏర్పాటు చేసిన అభినందన సభలో పలువురు రాజకీయ పార్టీల నాయకులు సన్మానించారు. టి పి సి సి రాష్ట్ర అధికార ప్రతినిధి కల్లుగీత డిపార్ట్మెంట్ రాష్ట్ర చైర్మన్ నాగరాజ్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి అయుబ్ ఖాన్ బీఆర్ఎస్ నేతలు నాగభూషణం గౌడ్, లెనిన్ రాజ్ కుమార్, సిపిఐ జిల్లా కార్యదర్శి విజయరాములు శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా విజయరాములు నాగరాజు గౌడ్ నాగభూషణం గోడు మాట్లాడుతూ. ఊహ తెలిసినప్పటి నుంచి జాన్ వెస్లీ అమరచింతలో అసమానతలు అంటరానితనం పై పోరాడి ఈ స్థాయికి ఎదిగారని కొని ఆడారు. బడుగు బలహీన వర్గాలు ఎస్సీ ఎస్టీలు భూస్వామ్య దోపిడి గురవుతుంటే ఆయన 40 సంవత్సరాల కాలంలో



ఇప్పటికి బీడీ కార్మికులు చేనేత కార్మికులు వ్యవసాయ కార్మికుల సమస్యలపై రాజి లేని పోరాటం నిర్వహిస్తున్నారని అన్నారు. అమరచింతకు చెందిన వ్యక్తి సిపిఎం రాష్ట్ర కార్యదర్శి గా ఎన్నికవడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులు వామపక్ష పార్టీల నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఇంటింటికి పూలే అంబేద్కర్ జ్ఞానమాల చేపట్టాలి.... దేశ ప్రజలకు రక్షణ కవచం భారత రాజ్యాంగం.....

రామగుండం:(జనం రిపోర్టర్ ):రామగుండం:ఫిబ్రవరి 16. మహాత్మా జ్యోతిరావు పూలే బాబాసాహెబ్ అంబేద్కర్ జ్ఞానమాల కార్యక్రమంలో భాగంగా ఆదివారం ప్రముఖ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కేబుల్ టీవీ ఆపరేటర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, మంతెన సంపత్, ప్రముఖ కార్మిక నాయకులు, తోట వేణు లు ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, బొంకూరి మధు, ఆలయ ఫౌండేషన్ సీఈవో తీట్లరమేష్ బాబులతో కలిసి గోదావరిఖని పట్టణంలో, పూలే అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి జ్ఞానమాల కార్యక్రమాన్ని చేపట్టారు.మహాత్మ జ్యోతిరావు పూలే బాబాసాహెబ్ అంబేద్కర్ పేరిటచేపట్టే జ్ఞానమాల కార్యక్రమం అనగారిన వర్గాల్లో చైతన్యాన్ని స్ఫూర్తిని నింపుతుందని, ప్రముఖ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కేబుల్ టీవీ ఆపరేటర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మంతెన సంపత్ అన్నారు. పూలే అంబేద్కర్ జ్ఞానమాల కోల్, బెల్టు ప్రాంతంతో పాటు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించాలన్నారు. రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో ఇంటింటికి జ్ఞానమాల కార్యక్రమాన్ని చేపట్టాలన్నారు. పూలే అంబేద్కర్ ఆలోచన విధానాన్ని ఇంటింటికి తీసుకువెళ్లే కార్యక్రమంలో తన సహకారం ఎల్లవేళలా ఉంటుందన్నారు. ప్రముఖ కార్మిక నాయకులు తోట వేణు మాట్లాడుతూ, మనువాద శక్తులు భారత రాజ్యాంగాన్ని మార్చేందుకు కుట్రలు అందుతున్నాయని దానిని తిప్పి కొట్టాల్సిన





అవసరం ఉందన్నారు. భారత రాజ్యాంగమే దేశ ప్రజలకు రక్షణ కవచంగా ఉందన్నారు. పూలే అంబేద్కర్ జ్ఞానమాల గొప్ప కార్యక్రమం అన్నారు. ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం ఆలయ ఫౌండేషన్ చేస్తున్న కృషిని అభినందించారు.ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మైస రాజేష్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొంకూరి మధు, ఆలయ ఫౌండేషన్ సీఈవో,తీ ట్ల రమేష్ బాబు,ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జాతీయ కార్యదర్శి కొంకటి లక్ష్మణ్,రాష్ట్ర కార్యదర్శి శ్రీ,మంతెన లింగయ్య,రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ కన్వీనర్ బూడిద మహేందర్, ఆలయ ఫౌండేషన్ డిప్యూటీ సీఈవో మిట్టపల్లి రాజేంద్రకుమార్, సభ్యులు ఆర్నా కొండ కొండ వెంకటేశ్వర్లు, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రామగుండం నియోజకవర్గ ఇన్చార్జి బోట్ల స్వామి, జిల్లా కోకన్వీనర్లు, పోగుల రంగయ్య దుబాసి బొందయ్య గద్దల శశిభూషణ్ , కలువల రాజేశం,అంతర్గాం మండల సీనియర్ నాయకులు ఉప్పులేటి పవన్ కుమార్ , ఏఐటీయూసీ రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు ఎంఏ కరీం ప్రధాన కార్యదర్శి శనిగరం చంద్రశేఖర్ , ఆలయ ఫౌండేషన్ సభ్యులు మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కనుకుంట్ల సమ్మయ్య ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం సీనియర్ నాయకులు కొంకటి శ్రీకాంత్, ఆవు నూరి రాంబాబు, మంతెన అశోక్, కుక్క సతీష్ సిహెచ్ రమేష్, ఆలయ ఫౌండేషన్ సభ్యులు కృష్ణ చారి కలవల సాగర్, తదితరులు పాల్గొన్నారు.

### మంతెన సంపత్, తోట వేణుకు ఘన సన్మానం..

ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం సీనియర్ నాయకులు, కలువల రాజేశం ఆధ్వర్యంలో, ముఖ్య అతిథులుగా హాజరైన మంతెన సంపత్, తోట వేణుకు శాలువ కప్పి ఘనంగా సన్మానించారు.

## రోడ్డు వేశారు... వరిగడ్డి వదిలేశారు..!!

## వరిగడ్డి నుంచి ఇబ్బందులు పడుతున్న గ్రామస్తులు..!!

**పలుమార్లు చెప్పిన పట్టించుకోని కాంట్రాక్టర్..!!**

**దుమ్ము ధూళితో నిండిపోతున్న రోడ్డుకు ఇరువైపులు ఉన్న ఇండ్లు..**



వికారాబాద్ జిల్లా ప్రతినిధి: నవాబు పేట్ (జనం రిపోర్టర్ ):నవాబుపేట్ మండల పరిధిలోని పుల్ మామిడి గ్రామంలో సిసి రోడ్లు వేసి వాటర్ క్యూరింగ్ కోసం సిసి రోడ్డుపై వరిగడ్డి వేయడం జరిగిందని అన్నారు. వాటర్ క్యూరింగ్ అయిపోయినా కానీ సిసి రోడ్ పైన కుప్పలుగా వరిగడ్డి వేశారు కానీ రోడ్డుమీది నుంచి తీయడం లేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. సిసి రోడ్డు వేసిన కాంట్రాక్టర్ కు పలుమార్లు తెలిపిన



కానీ పట్టించుకోవడం లేదన్నారు. సిసి రోడ్డు మీద ఉన్న వరిగడ్డి క్యూరింగ్ లేకపోవడంతో పొడిగా ఉన్న ఈ గడ్డి రోడ్డుకు ఇరువైపు లో ఉన్న ఇండ్లలోకి రావడం జరుగుతుందని గ్రామస్తులు పేర్కొన్నారు. చిన్నపిల్లలు రోడ్డుపై ఆడుకునేటప్పుడు గాలి ద్వారా వారు పీల్చుకొని డస్ట్ ఎలర్జీ వచ్చే అవకాశం ఉందని గ్రామస్తులు ఆరోపించారు. సంబంధిత అధికారులు స్పందించి వెంటనే ఈ వరిగడ్డిని రోడ్డు మీద నుంచి తొలగించాలని గ్రామస్తులు కోరారు.

## విద్యుత్ షాక్ కు గురైన బాలిక...



అశ్వారావుపేట, (జనం రిపోర్టర్ )::అశ్వారావుపేట మండలం, ఉట్లపల్లి గ్రామానికి చెందిన కేత విజయ్ - లక్ష్మీ దంపతుల కూతురు కేత లాస్య ఇంటి డాబాపై బట్టలు ఆరేస్తూ ఉండగా.. ప్రమాదవశాత్తు 33 కేవీ విద్యుత్ తీగలు తగిలాయి. దీంతో విద్యుత్ షాక్ కు గురై బాలిక దేహం కాలిపోయింది.అశ్వారావుపేట సామాజిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు.అక్కడి వైద్యులు ప్రథమ చికిత్స చేసి పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన వైద్యం కోసం ఖమ్మం ఆస్పత్రికి తరలించారు.ఇంటికి అతి సమీపంలో ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ లైన్ ను తొలగించాలని.. విద్యుత్ శాఖ, గ్రామ పంచాయతీ సిబ్బందికి పలుమార్లు విన్నవించుకున్న పట్టించుకోలేదని బాధిత కుటుంబ సభ్యులు వాపోయారు. విద్యుదాఘాతంతో గాయపడిన బాలిక కేత లాస్య ఉట్లపల్లి ప్రభుత్వ పాఠశాలలో 8వ తరగతి చదువుతుంది.

## దొంగ ఇనుము బంగారం అయితే రోడ్డును ఆక్రమించిన ఇనుప సామాన్ల దుకాణం

నాయుడుపేట ):నాయుడుపేట, పూతలపట్టు, జాతీయ రహదారిలో ఇనుప సామాన్ల దుకాణం వాహనాల రాకపోకలకు ఇబ్బందిగా మారింది. రోడ్డును ఆక్రమించడంతో ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. అటు జాతీయ రహదారిని, ఇటు బీడీ కాలనీకి వెళ్లే మార్గాన్ని ఆక్రమించి ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారు. దొంగిలించిన ఇనుమును కొంటూ అటు అధికారులను ఇటు ప్రజలను మోసం చేస్తూ జోబులు నింపుకుంటున్నారు. అధికారులు మాత్రం అటువైపు తలతిప్పి చూడడం లేదు. దుకాణాల యజమానులు మాత్రం తుప్పు పట్టిన ఇనుముతో కోట్లు గనిస్తున్నారు. గోల్మాల్ తూకాలతో వినియోగదారులకు టోపీ పెట్టి తృణమో, పనమో, ముట్ట చెబుతున్నారు. తూనికలు కొలతలు అధికారులు పూర్తిగా నాయుడుపేట నే మర్చిపోయినట్టున్నారు. ప్రజలకు భరోసా కల్పించాల్సిన అధికారులు దుకాణాల యజమానులతో లాలూచీపడి తనిఖీలను వాయిదా వేస్తున్నారు అంటూ గట్టిగా పట్టణంలో విమర్శలు ఎదురవుతున్నాయి. ఇకనైనా అధికారులు స్పందించి ప్రజలకు న్యాయం చేస్తారని ఎదురు చూస్తున్నారు.

## అభ్యాస్ స్కూల్ పూర్వ విద్యార్థుల ప్రతిభ.. - జేఈఈ మెయిన్స్ లో అద్భుత శాతంతో ఉత్తీర్ణత.

చీపురుపల్లి (గరివిడి) జాతీయ స్థాయిలో అత్యున్నత ఇంజనీరింగ్ కళాశాలలు ఐఐటీ, నిట్ లలో ప్రవేశాలకు సంబంధించిన జేఈఈ మెయిన్స్ తొలి విడుత ప్రవేశ పరీక్ష ఫలితాలలో గరివిడి పట్టణం స్థానిక అభ్యాస్ స్కూల్ లో ఐఐటీ ఫౌండేషన్ ప్రోగ్రాం తీసుకున్న పలువురు విద్యార్థులు ఎస్ భవ్య సంహిత 99.35 శాతం, బివిఎస్ ఆశ్రీత 97.39, కె. శ్రీవల్లికా గాంధీ 97, ఐ. ధృతి 96.58, బి. అభిరామ్ 96.10, ఐ. నిహారిక 95.75, బిజిఎస్ చతుర్వేది 94.11, ఎస్. భానుమూర్తి 92 శాతం సాధించారు. ఈ సందర్భంగా అభ్యాస్ స్కూల్ చైర్మన్ డా. ఎ సుధీర్, డైరెక్టర్ జి నరసింగరావు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, ఇతర సిబ్బంది అభినందించారు. ఈ సందర్భంగా స్కూల్ చైర్మన్ సుధీర్ మాట్లాడుతూ 2వ విడుత పరీక్ష ఫలితాలలో మరి కొంతమంది విద్యార్థులు అత్యధిక మార్కుల శాతం సాధిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.

## ఇళ్ల నిర్మాణంకు సిమెంట్ అందజేత.. ముల్లు రమణ దంపతులు.

చీపురుపల్లి:శ్రీ దుర్గా మల్లేశ్వర సేవా టెస్ట్ ఆధ్వర్యంలో ట్రస్ట్ చైర్మన్, నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు ముల్లు రమణ, కుమరాం గ్రామ సర్పంచ్ ముల్లు రమాదేవి దంపతులు గుసిడి పెంటయ్య ఇల్లు నిర్మాణం కొరకు 40 బస్తాల సిమెంట్, రఘుమండ సత్యవతికు 15 బస్తాల సిమెంట్ ఆదివారం అందజేశారు. ఈ సందర్భంగా వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బెల్లాన రమణ ,అంపోలు సత్యం, రౌతు నారాయణ రావు, రఘుమండ్ రవి, సనాపతి శాంత్రావు, శానపతి గోపి,గుసిడి రమేష్ పాల్గొన్నారు.

## మహాప్రభో మాకితన చెరువు రోడ్డు పట్టించుకోరా

అమలాపురం:అమలాపురం నియోజవర్గం ఉప్పలగుప్తం మండలంకితనచెరువు తూము దగ్గర నుండి పాతాళ దెబ్బ వరకు రోడ్డు గ్రామపంచాయతీ అధికారులు కానీ స్థానిక ఎమ్మెల్యే గాని ఎవరు ఈ రోడ్డుని పట్టించుకోవట్లేదు ఈ రోడ్డు మార్గముగుండా సూదాపాలెం. బీమనపల్లి. నంగవరం. సన్నవల్లి. పెదగాడవెల్లి. గొల్ల వెల్లి మండల కేంద్రం ఉప్పలగుప్తం వేలాదిమంది రోజు ప్రయాణం చేయుదురు అయినా ఈ రోడ్డును పట్టించుకునే నాధుడే లేడు పాతాళ దిబ్బలో గతంలో ఓఎన్జిసి డ్రిల్లింగ్ అప్పుడు వాళ్లకి అవసరం కొరకు రోడ్డు వేసి ఉన్నారు ఇప్పుడు ఏ అధికారులు పట్టించుకోవడం లేదు కావున కూటమిప్రభుత్వం అధికారములో ఉన్నది కావున ఇప్పుడైనా డిప్యూటీ సీఎంపవన్ కళ్యాణ్ ఆశయాలు నెరవేస్తారని ఈ గ్రామస్తులు కోరుకుంటున్నారు అధికారులు స్వయంగా పరిశీలించి రోడ్డు వేయవలసిందిగా గ్రామస్తులు మహిళలు కోరుతున్నారు

## ఈ నెల 18న కృష్ణా జిల్లా సీనియర్ టెన్నిస్ బాల్ క్రికెట్ జట్ల ఎంపిక

గన్నవర:కృష్ణా జిల్లా టెన్నిస్ బాల్ క్రికెట్ సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 18 వ తేదీ 2 గంటలకు ఉంగుటూరు మండలం పెద్ద ఆవుటపల్లి హై వే క్రీడా ప్రాంగణంలో ఉమ్మడి కృష్ణా జిల్లా స్త్రీ, పురుషుల జట్ల ఎంపిక నిర్వహిస్తున్నట్లు జిల్లా టెన్నిస్ బాల్ క్రికెట్ సంఘం కార్యనివాహక కార్యదర్శి ధనియాల నాగరాజు తెలిపారు.ఆదివారంమీడియాతోమాట్లాడుతూప్రతిభ కనబరిచిన క్రీడాకారులను గుర్తించి జిల్లా జట్టుకు ఎంపిక చేయడం జరుగుతుందని, అనంతరం జట్లు చిత్తూరు జిల్లా తిరుపతి లో ఈ నెల 21నుండి 23 వరకు జరిగే ఆంధ్రప్రదేశ్ అంతర జిల్లాల స్త్రీ, పురుషుల ఛాంపియన్ షిప్ పోటీలకు పంపుతామన్నారు.రాష్ట్ర స్థాయి పోటీలలో నైపుణ్యం ప్రదర్శించిన క్రీడాకారులను మార్చి 11 నుండి నాగపూర్ లో జరుగబోయే జాతీయ స్థాయి టి. 20 టెన్నిస్ బాల్ క్రికెట్ పోటీలకు ఎంపిక చేయడం జరుగుతుందని చెప్పారు. ఆసక్తి కల క్రీడాకారులుఎంపిక సమయానికి ఒరిజినల్ ఆధార్ కార్డు తో హాజరు కావాలని ఆయన కోరారు. వివరాలకు 9490798909 నంబర్ లో సంప్రదించాలనిసుచించారు.

జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక

సంపాదకీయం

# ఉచితాలకు బ్రేక్ పడేనా ?

## (విశ్లేషణ)

ఎన్నికలకు ముందు రాజకీయ పార్టీలు ఉచితాలను ప్రకటించేసంస్కృతిని తప్పుపడుతూ దేశ సర్వోన్నత న్యాయస్థానం అయిన సుప్రీంకోర్టు ధర్మాసనం ఈ నెల 12న తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. నగదు బదిలీ పథకాలు, ఉచిత రేషన్, డబ్బు అందుతున్నందున ప్రజలు పని చేయడానికి ఇష్టపడకుండా ఉండటానికి ఈ పద్ధతిని అనుమతిస్తుందని వ్యాఖ్యానించింది.పట్టణ ప్రాంతాల్లో నిరాశ్రయులకు ఆశ్రయం కల్పించే హక్కుకు సంబంధించిన కేసును విచారించిన జస్టిస్ బిఆర్ గవాయ్, జస్టిస్ అగస్టిన్ జార్జ్ మాసిహ్‌లతో కూడిన సుప్రీం ధర్మాసనం ఎన్నికలకు ముందు ఉచితాలు ఇవ్వడంపై అసహనం వ్యక్తం చేసింది.దురదృష్టవశాత్తూ ఈ ఉచితాల కారణంగా పని చేయడానికి ప్రజలు సుముఖంగా లేరు. వారికి ఉచిత రేషన్ అందుతోంది. వారు ఏ పనీ చేయకుండానే డబ్బులు తీసుకుంటున్నారు' అని జస్టిస్ గవాయ్ వ్యాఖ్యానించారు. నిరాశ్రయులను సమాజంలో ప్రధాన స్రవంతిలో చేర్చి దేశాభివృద్ధికి దోహదపడేలా చూడాలని ధర్మాసనం అభిప్రాయపడింది. దేశాభివృద్ధికి తోడ్పడటం ద్వారా వారిని ప్రధాన స్రవంతిలో భాగం చేయడానికి బదులు, పరాన్నజీవుల వర్గాన్ని సృష్టించడం లేదా? అని ధర్మాసనం ప్రశ్నించింది. మహారాష్ట్రలోని రైతులకు కూలీలు దొరకడం లేదని, వారికి ఇంట్లో ఉచితంగా సరుకులు అందుతున్నాయని జస్టిస్ బీఆర్ గవాయ్ తన వ్యక్తిగత అనుభవాన్ని వివరించారు. అభివృద్ధికోసం ప్రజలను సమాజంలో విలీనం చేయాలని సూచించారు.ఇలాంటి పరిస్థితులలో అటు రాజకీయ పార్టీలు, ప్రజలు ఆలోచించాల్సిన సమయం ఆసన్నమైంది. ఇటువంటి ప్రలోభాలు దేశ ఆర్థికాభివృద్ధికి ఆటంకం కలిగిస్తాయని తెలుసుకోవాలి. వీటి వలన అధికారంలోకి వచ్చిన ప్రభుత్వాలకు కూడా ఆర్థికంగా చాలా ఇబ్బందులు పడతాయి. ఉచితాల వలన మిగిలిన అభివృద్ధి కార్యక్రమాలకు నిధులు కేటాయించడం కష్టం. ఇటువంటి పరిస్థితులలో గతంలో సుప్రీం కోర్టు ఎన్నిక మేనిఫెస్టోల విషయలో ఇచ్చిన మార్గదర్శకాలు ఏమిటి..? మొదలైన వాటికోసం పరిశీలిద్దాం.సుప్రీంకోర్టు ఆదేశాలు: యస్. సుబ్రమణ్యం బాలాజీ వెర్సెస్ తమిళనాడు ప్రభుత్వం కేసులో 5 జులై 2013న సుప్రీం కోర్టు ఎన్నికల సంఘానికి అన్ని గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలతో సంప్రదించి ఎన్నికల మేనిఫెస్టోలోని అంశాలకు మార్గదర్శకాలను రూపొందించాలని తన తీర్పులో ఆదేశించింది. మార్గదర్శకాలను రూపొందించడానికి మార్గదర్శక సూత్రాలను తెలిపింది. 'ఎన్నికల మేనిఫెస్టోలోని వాగ్దానాలను ప్రజాప్రాతినిధ్య చట్టంలోని సెక్షన్ 123 ప్రకారం అవినీతి ఆచరణగా భావించలేమని చట్టంలో స్పష్టంగా ఉన్నా ఏ రకమైన ఉచితాల పంపిణీ అయినా నిస్సందేహంగా ప్రజలందరినీ ప్రభావితం చేస్తుందనే వాస్తవాన్ని తోసిపుచ్చలేమని, ఇది స్వేచ్ఛాయుతమైన న్యాయమైన ఎన్నికల మూలాన్ని పెద్ద స్థాయిలో కదిలిస్తుందని,ఎన్నికల ప్రక్రియ స్వచ్ఛత దెబ్బతినకుండా చూసేందుకు రాజ్యాంగంలోని ఆర్టికల్ 324 ప్రకారం ఎన్నికల సంఘానికి లభించిన అధికారాల ద్వారా గతంలో మోడల్ ప్రవర్తనా నియమావళి ప్రకారం ఆదేశాలు జారీ చేసిందని, రాజకీయ పార్టీలు ఎన్నికల తేదీని ప్రకటించక ముందే తమ ఎన్నికల మేనిఫెస్టోను విడుదల చేస్తారనే వాస్తవాన్ని సుప్రీంకోర్టు గుర్తించిందని, ఎన్నికల ప్రకటనకు ముందు చేసే ఏ చర్యనైనా నియంత్రించే అధికారం ఎన్నికల కమిషన్‌కు ఉన్నప్పటికీ ఎన్నికల మేనిఫెస్టో ఉద్దేశం నేరుగా ఎన్నికల ప్రక్రియతో ముడిపడి ఉన్నందున ఈ విషయంలో మినహాయింపు ఇవ్వవచ్చని సుప్రీంకోర్టు తెలిపింది.ఎన్నికల సంఘం సూచనలు: సుప్రీం కోర్టు ఆదేశాలను స్వీకరించిన తరువాత ఎన్నికల సంఘం గుర్తింపు పొందిన జాతీయ, రాష్ట్ర రాజకీయ పార్టీలతో సమావేశాన్ని నిర్వహించి వారి వైరుధ్య అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకున్న పిదప స్వేచ్ఛాయుత నిష్పక్షపాత ఎన్నికల ప్రయోజనాల దృష్ట్యా పార్లమెంటు లేదా రాష్ట్రానికి ఏదైనా ఎన్నికల కోసం ఎన్నికల మేనిఫెస్టోలను విడుదల చేసేటప్పుడు పాటించవలసిన నియమాలను ప్రవర్తనా నియమావళిలో 8వ భాగం లో మేనిఫెస్టోను చేర్చుతూ 2015 ఏప్రిల్ 24న కేంద్ర ఎన్నికల సంఘం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ ఉత్తర్వుల్లో ఎన్నికల మేనిఫెస్టోలో అంశాలు రాజ్యాంగంలో పొందుపరచబడిన ఆదర్శాలు సూత్రాలకు విరుద్ధంగా ఏవీ ఉండకూడదని, మోడల్ ప్రవర్తనా నియమావళిలోని ఇతర నిబంధనల స్ఫూర్తికి అనుగుణంగా ఉండాలని,రాజ్యాంగంలో పొందుపరచబడిన రాష్ట్ర విధాన నిర్దేశక సూత్రాలు పౌరులకోసం వివిధ సంక్షేమ చర్యలను రూపొందించాలని రాష్ట్రాన్ని ఆదేశిస్తున్నాయి కాబట్టి ఎన్నికల మేనిఫెస్టోలలో అటువంటి సంక్షేమ చర్యల వాగ్దానానికి ఎటువంటి అభ్యంతరం ఉండదని, రాజకీయ పార్టీలు ఎన్నికల ప్రక్రియ స్వచ్ఛతకు భంగం కలిగించే లేదా తమ ఓటు హక్కును వినియోగించుకోవడంలో ఓటర్లపై అనవసరమైన ప్రభావాన్ని చూపే అవకాశం ఉన్న వాగ్దానాలు చేయడం మానుకోవాలని, మేనిఫెస్టోలు వాగ్దానాల హేతుబద్ధతను కలిగి ఉండాలని, నెరవేర్చడానికి సాధ్యమయ్యే హామీలపైనే ఓటర్ల విశ్వాసాన్ని కోరాలని, ప్రజాప్రాతినిధ్య చట్టం 1951లోని సెక్షన్ 126 ప్రకారం నిర్దేశించినట్లు నిషేధిత కాలంలో మేనిఫెస్టో విడుదల చేయకూడదని, ఒకేవిడత ఎన్నికల విషయంలో పోలింగ్‌కు ముందు అమలుచేసే నిషేధాజ్ఞల కాల వ్యవధిలో మేనిఫెస్టోలు ప్రకటించరాదని, ఒకటికంటే ఎక్కువ విడతల్లో ఎన్నికలు జరిగితే ప్రతి విడత పోలింగ్‌కు ముందు ప్రకటించే నిషేధాజ్ఞల వ్యవధిలో మేనిఫెస్టోలు విడుదల చెయ్యకూడదని, ఎన్నికల మేనిఫెస్టో ప్రకటించిన మూడు రోజుల్లోగా రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారికి రాజకీయ పార్టీలు అభ్యర్థులు తప్పనిసరిగా ఆంగ్ల, హిందీ భాషల్లో మూడు ప్రతులు సమర్పించాలని ఎన్నికల ప్రవర్తన నియమావళిలోని 8వ భాగంలో పేర్కొన్న విధివిధానాలకు అనుగుణంగానే మేనిఫెస్టోలో హామీలు, కార్యక్రమాలు, విధానాలు

# భారతదేశాన్ని భయభ్రాంతులకు గురిచేసే కుట్ర..
# లాహెూర్ నుండి జరిగిందా?

ఉత్తరప్రదేశ్‌లోని సంభాల్‌లో ఇటీవల జరిగిన అల్లర్ల వెనుక పాకిస్తాన్ సంబంధం బయటపడింది. అల్లర్లలో పాల్గొన్న పరారీలో ఉన్న చాలా మంది నిందితులు పాకిస్తాన్ జైలులో ఉన్న నిందితుడు మహ్మద్ ఉస్మాన్‌తో సంబంధాలు కలిగి ఉన్నట్లు దర్యాప్తు సంస్థలు అనుమానిస్తున్నాయి. దర్యాప్తులో ఇదే విషయం వెల్లడైంది. ఉస్మాన్ సంభాల్ లోని దీపా సారాయ్ నివాసి. ప్రస్తుతం అతను పాకిస్తాన్‌లోని లాహెూర్ జైలులో ఉన్నాడు. దర్యాప్తు సంస్థల ప్రకారం, మహ్మద్ ఉస్మాన్ AQIS చీఫ్ మౌలానా అసిమ్ ఉమర్‌తో సంప్రదింపులు జరిపాడు. 2019లో, మౌలానా అసిమ్ ఉమర్‌ను ఆఫ్ఘనిస్తాన్‌లో అమెరికన్ సైనికులు హతమార్చారు. హింసాకాండను లోతుగా పరిశీలించడానికి ప్రయత్నిస్తున్న దర్యాప్తు సంస్థలు, భారతదేశం నుండి పారిపోయిన తర్వాత, ఉస్మాన్ AQIS లో చేరాడు. ఆ తర్వాత సంభాల్‌లోని యువకులతో సంప్రదింపులు జరుపుతున్నాడని దర్యాప్తు సంస్థలు అనుమానిస్తున్నాయి. 2024 సంవత్సరంలో, ఉస్మాన్ పాకిస్తాన్‌లో ఒక కేసులో పట్టుబడ్డాడు. అప్పటి నుండి అతను లాహెూర్ జైలులో ఉన్నాడు. పరారీలో ఉన్నా.. అల్లర్లకు ఫోన్ ద్వారా ప్లాన్ చేసినట్లు నిఘా వర్గాలు అనుమానిస్తున్నాయి. ఈమేరకు పాకిస్తాన్ భారతదేశానికి సమాచారం అందించింది. సాంభాల్‌లోని దీపా సారాయ్ ప్రాంతం నుండి చాలా మంది తప్పిపోయినట్లు దర్యాప్తులో వెల్లడైంది. వీరిలో చాలా మందికి ఉగ్రవాద సంస్థ అల్ ఖైదా ఇండియన్ సబ్-ఇన్‌స్పెక్టర్‌తో సంబంధాలు ఉన్నట్లు దేశ నిఘా సంస్థలు తెలిపాయి. మొహమ్మద్ ఉస్మాన్ ధృవీకరణ కోసం పాకిస్తాన్ ప్రభుత్వం భారత విదేశాంగ మంత్రిత్వ శాఖకు పత్రాలను పంపింది. పాకిస్తాన్‌లో మొహమ్మద్ ఉస్మాన్ అరెస్టుకు సంబంధించిన పత్రాలను విదేశాంగ మంత్రిత్వ శాఖ జనవరి 25, 2025న సంభాల్ పోలీసులకు పంపింది. ఈ విషయంలో సంభాల్ పోలీసులు ఇప్పుడు ఒక నివేదికను సిద్ధం చేస్తున్నారు. పాకిస్తాన్‌లోని సంభాల్‌లోని ప్రజల గురించి మొహమ్మద్ ఉస్మాన్ ఇచ్చిన సూచనలో, సంభాల్ మాజీ ఎంపీ సఫీ ఉర్ రెహమాన్ పేరు కూడా ఉండటం విశేషం. సంభాల్‌కు చెందిన దీపా సారాయ్‌కు చెందిన చాలా మంది వాంటెడ్ ఉగ్రవాదులు ప్రస్తుతం పాకిస్తాన్‌లో ఉన్నారు. భారతదేశం వారిని వాంటెడ్ లిస్టులో ఉంచుతోంది. సంభాల్ హింసలో పాల్గొన్న వ్యక్తులను పట్టుకోవడానికి సంభాల్ పోలీసులు పోస్టర్లను విడుదల చేశారు. నిందితులకు సంబంధించిన సమాచారాన్ని వీలైనంత త్వరగా




పొందేందుకు వీలుగా జారీ చేసిన పోస్టుల హెూర్డింగ్‌లను కూడా ఏర్పాటు చేస్తామని పోలీసులు చెబుతున్నారు. హింసకు సంబంధించిన ప్రతి వీడియోలోనూ అనుమానాస్పదంగా ఉందని పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఈ వీడియోలో, ఆ వ్యక్తులను గుర్తించి, వారి పోస్టర్లను విడుదల చేస్తున్నారు. వీరిలో ఎక్కువ మంది పరారీలో ఉన్నారని చెబుతున్నారు. ఇదిలావుంటే, గత వారం, సంభాల్ హింసపై తప్పుదారి పట్టించే వీడియోను సోషల్ మీడియాలో షేర్ చేసిన వ్యక్తిని కూడా పోలీసులు అరెస్టు చేశారు. నిందితుడి పేరు మోమిన్ అని, అతను హర్యానాలోని నుహ్ నివాసిగా గుర్తించారు. జామా మసీదు వద్ద జరిగిన విధ్వంసానికి సంబంధించిన నకిలీ వీడియోను మోమిన్ యూట్యూబ్‌లో అప్‌లోడ్ చేశాడు. ఇప్పటివరకు, హింసకు సంబంధించి నలుగురు మహిళలు సహా మొత్తం 75 మంది జైలులో ఉన్నారు. వారిలో ఎవరికీ ఇంకా బెయిల్ రాలేదు.

# 119 మందితో అమృత్‌సర్‌లో
# ల్యాండ్ కాబోతున్న మరో అమెరికా విమానం..!

అక్రమ వలసదారుల తరలింపులో వెనక్కి తగ్గేదే లేదన్నట్టు వ్యవహరిస్తున్నారు అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్. ఇప్పటికే 104 మంది భారతీయులను సైనిక విమానంలో వెనక్కి పంపిన ట్రంప్ ప్రభుత్వం.. మరో రెండు విమానాల్లో ఇంకొంత మందిని భారత్‌కు తరలిస్తోంది. ఇందులో తొలి విమానం సీ-17 గ్లోబ్ మాస్టర్-3..119 మందితో అమృత్‌సర్‌లో దిగనుంది. ఈ 119 మందిలో 67 మంది పంజాబ్‌కు చెందినవారు కాగా.. మిగిలిన వారు ఇతర రాష్ట్రాలకు చెందినవాళ్లు. ఇక మరో విమానంలో ఎంత మందిని తరలించనున్నది ఇంకా ప్రకటించలేదు. 104 మంది అక్రమ వలసదారులతో వచ్చిన తొలి విమానం పంజాబ్‌లోని అమృత్‌సర్‌లో ల్యాండ్ అవగా.. ఇప్పుడు వస్తున్న రెండు విమానాలు కూడా అక్కడే ల్యాండ్ కానున్నాయి. అయితే అమెరికాలో అక్రమంగా ఉంటున్న భారతీయులను తీసుకువస్తున్న విమానాలు.. పంజాబ్‌లోని అమృత్‌సర్‌కే ఎందుకు వస్తున్నాయి..? గుజరాత్, హర్యానా, ఢిల్లీకి ఎందుకు వెళ్లడం లేదు..? ఇప్పుడు ఈ విషయం మీదే రాజకీయ వివాదం ప్రారంభమైంది. కేంద్ర ప్రభుత్వం కావాలనే అక్రమ వలసదారుల విమానాలను అమృత్‌సర్‌కు పంపిస్తోందని పంజాబ్ సీఎం భగవంత్‌మాన్‌సింగ్ ఆరోపిస్తున్నారు. పంజాబ్ పేరు చెడగొట్టేందుకే బీజేపీ ప్రయత్నిస్తోందని మండిపడుతున్నారు. పంజాబీలు మాత్రమే అక్రమంగా వలస వెళతారని ప్రచారం చేయడానికే మోదీ ప్రభుత్వం ఈ చర్యలు చేపట్టిందన్నారు. అటు బీజేపీ మాత్రం..పంజాబ్ సీఎం ఆరోపణలను తీవ్రంగా ఖండిస్తోంది. యూఎస్ నుంచి వచ్చే విమానాలకు అమృత్‌సర్ దగ్గర కాబట్టే ఆ విమానాశ్రయాన్ని ఎంచుకున్నారని బీజేపీ జాతీయ అధికార ప్రతినిధి ఆర్పీ సింగ్ తెలిపారు. ఇటువంటి సున్నితమైన విషయాలను రాజకీయ లబ్ధి గురించి వినియోగించుకోవడం సరైన చర్య కాదని మండిపడ్డారు. భగవంత్ మాన్ ఈ అంశాన్ని రాజకీయం చేస్తున్నారని, ముఖ్యమంత్రి తన స్థాయికి తగ్గట్టుగా నడుచుకోవాలని ఆర్పీ సింగ్ సూచించారు. ఆమ్ ఆద్మీ పార్టీ నేతలు దేశ భద్రత గురించి ఎప్పుడూ పట్టించుకోరని, రాజకీయాలు చేయడానికి ఎక్కడ అవకాశం దొరుకుతుందా అని ఎదురుచూస్తుంటారని ఆర్పీ సింగ్ మండిపడ్డారు. అయితే నేతల విమర్శలను పక్కన పెడితే.. అమెరికా నుండి బయల్దేరిన విమానాలకు.. పంజాబ్‌లోని అమృత్‌సర్ ఎయిర్‌పోర్టే దగ్గర. కాబట్టి అక్కడే ఆ విమానాలు




ల్యాండ్ అవుతున్నాయని ఏవియేషన్ నిపుణులు చెబుతున్నారు. 104 మంది భారతీయులతో గత వారం వచ్చిన యూఎస్ సైనిక విమానం.. అమెరికాలోని టెక్సాస్ నుండి బయల్దేరింది. అక్కడి నుండి 8,420 కిలోమీటర్లు ప్రయాణం చేసి.. జర్మనీలోని రామ్‌స్టెన్ ఎయిర్‌బేస్‌లో హాల్ట్ తీసుకుంది. అక్రమ వలసదారులు కాలకృత్యాలు తీర్చుకున్న అనంతరం రామ్‌స్టెన్ ఎయిర్‌బేస్ నుండి బయల్దేరి, 5 వేల 805 కిలోమీటర్ల దూరంలోని అమృత్‌సర్‌కు చేరుకుంది. ఇప్పుడు వస్తున్న విమానాలు కూడా ఇదే తరహాలో వచ్చే అవకాశం ఉంది. మరోవైపు మోదీ ప్రభుత్వం కూడా..అమెరికాలో నివాసం ఉంటున్న అక్రమ వలసదారులను స్వదేశానికి తీసుకువచ్చేందుకు భారత్ సిద్ధంగా ఉందని చెప్పారు. ఈ వ్యవహారంపై అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌తో చర్చించిన మోదీ.. ఈ ప్రయత్నాల్లో భారత్‌కు ట్రంప్ పూర్తి సహకారం అందిస్తారని ఆశిస్తున్నట్టు చెప్పారు. అక్రమ వలసదారుల అంశంలో ట్రంప్ చర్యలకు మోదీ మద్దతు పలకడంతో అమెరికాలో అక్రమంగా నివసిస్తున్న భారతీయుల గుర్తింపు, వారిని స్వదేశానికి పంపించే ప్రక్రియ వేగవంతం కానుంది. అమెరికాలో మొత్తం 1.4 కోట్ల మంది అక్రమ వలసదారులు ఉన్నట్టు అంచనా. వారిలో 7 లక్షలకు పైగా భారతీయులు ఉన్నారని గణాంకాలు చెబుతున్నాయి. ట్రంప్ చర్యల కారణంగా వారందరూ కూడా స్వదేశానికి రాక తప్పని పరిస్థితి నెలకొంది.

# ఢిల్లీలో డబుల్ ఇంజన్ కాదు.. 'ట్రిపుల్ ఇంజన్' సర్కార్..
# వేగంగా కదులుతున్న పావులు..!

దేశ రాజధాని ఢిల్లీలో పాగా వేసేందుకు పక్కా ప్రణాళికతో ముందుకు వెళ్తోంది భారతీయ జనతా పార్టీ. ఈ క్రమంలోనే ఢిల్లీలో డబుల్ ఇంజన్ కాదు.. 'ట్రిపుల్ ఇంజన్' సర్కార్ అంటోంది. 27 ఏళ్ల తర్వాత ఢిల్లీ అధికార పీఠం దక్కించుకున్న బీజేపీ.. ఇప్పుడు మున్సిపల్ కార్పొరేషన్ ఆఫ్ ఢిల్లీ ఎన్నికలపై ఫోకస్ పెట్టింది. ఇప్పటికే గ్రౌండ్ లెవల్‌లో కసరత్తు మొదలు పెట్టింది. మున్సిపల్ స్థాయిలోనూ బీజేపీ విజయం సాధించి.. మేయర్ పీఠం దక్కించుకుంటే%ఔ% 'ట్రిపుల్ ఇంజన్' సర్కార్ బీజేపీ ఏలుబడిలోకి వచ్చినట్టవుతుంది.అందుకే ఎంసీడీ ఎన్నికల్లోనూ పట్టు సాధించాలని ఆశిస్తోంది భారతీయ జనతా పార్టీ. ఇందుకోసం అమ్ ఆద్మీ పార్టీ కౌన్సిలర్లకు గాలం వేస్తోంది కమల దళం. తాజాగా నలుగురు ఆప్ కౌన్సిలర్లు బీజేపీలో చేరారు. ఇప్పటి వరకు మొత్తం 12 మంది ఆప్ కౌన్సిలర్లు బీజేపీలోకి జంప్ అయ్యారు. చాలా మంది ఆప్ కౌన్సిలర్లు అసెంబ్లీ ఎన్నికల ఫలితాల కంటే ముందే బీజేపీలో చేరారు. దీంతో బీజేపీ బలం మరింత పెరిగింది.ఇక ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 250 కౌన్సిలర్ స్థానాలున్నాయి. తాజా అసెంబ్లీ ఎన్నికల్లో 8 మంది బీజేపీ కౌన్సిలర్లు, ముగ్గురు ఆప్ కౌన్సిలర్లు ఎమ్మెల్యేలుగా నెగ్గారు. అలా ఎంసీడీలో 12 కౌన్సిలర్ స్థానాలు ఖాళీ అయ్యాయి. వాటికి ఉప ఎన్నికలు జరగాల్సి ఉంది. ఈ నేపథ్యంలోనే ఇప్పటి నుంచే కసరత్తు మొదలు పెట్టారు కమలనాథులు. మునిసిపల్ కార్పొరేషన్ అఫ్ ఢిల్లీలో తాజాగా బీజేపీ బలం 112, ఆప్ బలం 119గా ఉంది. అయితే లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికల ఫలితాల తర్వాత ఎంసీడీలో బీజేపీ బలం పెరిగింది. ఢిల్లీలోని ఏడుగురు లోక్‌సభ ఎంపీలు, ముగ్గురు రాజ్యసభ ఎంపీలు, ఎంసీడీ పరిధిలోని 14 మంది ఎమ్మెల్యేలకు కూడా మేయర్ ఎన్నికల్లో ఓటు హక్కుంది. మేయర్ ఎన్నికల్లో ఓటు హక్కున్న 14 మంది ఎమ్మెల్యేలు, ఏడుగురు ఎంపీలు బీజేపీకి చెందినవారే. అంటే ఏప్రిల్ జరిగే ఎన్నికల్లో మేయర్ సీటు గెలుచుకునే అవకాశాలు బీజేపీకి బలంగా ఉన్నాయి. ఢిల్లీ ప్రజలు ట్రిపుల్ ఇంజన్ సర్కార్‌ను కోరుకుంటున్నారని , అందుకే ఆప్ కౌన్సిలర్లు కూడా బీజేపీలో చేరుతున్నారని అన్నారు ఢిల్లీ బీజేపీ అధ్యక్షుడు వీరేంద్ర సచ్‌దేవా.మరోవైపు ఢిల్లీలో ప్రభుత్వ ఏర్పాటుకు బీజేపీ రెడీ




అవుతోంది. ఇందుకు సంబంధించిన సన్నాహాలను మొదలుపెట్టింది. ఇందులో భాగంగా ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారానికి ముహూర్తం కూడా ఫిక్స్ చేసింది. ఫిబ్రవరి 19 లేదా 20వ తేదీన ఢిల్లీ నూతన ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారోత్సవం జరిగే అవకాశం ఉందని పార్టీ వర్గాలు వెల్లడించాయి. అయితే కౌన్ బనేగా ఢిల్లీ సీఎం? హస్తినాకి కొత్త బాస్ ఎవరనే దానిపై ఇంకా ఉత్కంఠ నెలకొంది. ఫిబ్రవరి 17, 18 తేదీల్లో శాసనసభా పక్ష సమావేశం ఏర్పాటు చేసి ముఖ్యమంత్రి అభ్యర్థిని ఎన్నుకోనున్నారు. మరోవైపు గెలిచిన 48 మంది ఎమ్మెల్యేలలో 15 మంది పేర్లను షార్ట్ లిస్ట్ చేశారు. వారిలో తొమ్మిది మందిని ముఖ్యమంత్రి, మంత్రులు, స్పీకర్ పదవులకు ఎంపిక చేయనున్నట్లు సమాచారం.ఇదిలాఉండగా, సీఎం రేసులో న్యూఢిల్లీ నియోజకవర్గం నుంచి మాజీ సీఎం కేజ్రీవాల్‌ను ఓడించిన పర్వేష్ వర్మ సహా పలువురి పేర్లు వినిపిస్తున్నాయి. మరి ఎవరిని ఫైనల్ చేస్తారన్నది మోదీతో భేటీ తర్వాత ఓ క్లారిటీ వస్తుందని ఢిల్లీ బీజేపీ నేతలు చెబుతున్నారు. ప్రస్తుతం ప్రధాని మోదీ అమెరికా పర్యటనలో ఉన్నారు. ఆయన రాగానే ఢిల్లీ పీఠంపై కూర్చునేదీ ఎవరో తేలిపోనుంది.

## మోదీ-ట్రంప్ భేటీ తర్వాతే భారత్‌కు అమెరికా భారీ షాక్!



భారత ప్రధాని నరేంద్రమోదీ అమెరికా పర్యటన అలా ముగించి ఇలా వచ్చారో లేదో.. భారత్‌కు ట్రంప్ భారీ షాకిచ్చారు. భారత్, బంగ్లాదేశ్‌తో పాటు ప్రపంచంలోని పలు దేశాలకు అందించే మిలియన్ డాలర్ల నిధుల్ని రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు. అమెరికా డిపార్ట్‌మెంట్ ఆఫ్ గవర్నమెంట్ ఎఫీషియన్సీ శాఖ బాధ్యతలను ప్రపంచ కుబేరుడు ఎలోన్ మస్క్ నిర్వహిస్తున్నారు. ఎలోన్ మస్క్ సూచన మేరకు ట్రంప్ ఈ నిర్ణయం తీసుకున్నారు. ప్రధాని మోదీ గతవారం అమెరికాలో పర్యటించారు. పర్యటన సమయంలో ఇద్దరు నేతలు అమెరికా-భారత్ సంబంధాలను బలోపేతం చేసేలా ముఖ్యమైన ప్రకటనలు చేశారు. ఈ తరుణంలో ట్రంప్ నేతృత్వంలోని ప్రభుత్వం భారత్‌లో ఓటర్ల సంఖ్యను పెంచడానికి కేటాయించే 21 మిలియన్ల డాలర్లను, బంగ్లాదేశ్ రాజకీయాల్ని బలోపేతం చేసేందుకు ఉద్దేశించిన 29 మిలియన్ల డాలర్ల మొత్తాన్ని తగ్గించాలని అమెరికా నిర్ణయించినట్లు ఎలోన్ మస్క్ ప్రభుత్వ సామర్థ్య విభాగం డోజ్ ఆదివారం ప్రకటించింది. ఇదే విషయాన్ని డోజ్ ఎక్స్ వేదికగా ట్వీట్ చేసింది. కాగా, డొనాల్డ్ ట్రంప్‌ని ప్రధాని మోదీని కలిసిన కొద్ది రోజులకే ఈ ప్రకటన రావడం గమనార్హం. మరోవైపు బంగ్లాదేశ్‌లో, రాజకీయ స్థిరత్వాన్ని పెంపొందించడానికి, ప్రజాస్వామ్య పాలనను మెరుగుపరచడానికి రూపొందించిన కార్యక్రమంలో భాగంగా అమెరికా ఆదేశానికి 29 మిలియన్ డాలర్లను కేటాయిస్తుండేది. తాజాగా ఆ నిధుల కేటాయింపుల్ని ట్రంప్ ప్రభుత్వం రద్దు చేసింది. హింసాత్మక నిరసనల మధ్య షేక్ హసీనా నేతృత్వంలోని ప్రభుత్వాన్ని సైన్యం గద్దె దించడంతో దేశం రాజకీయ సంక్షోభాన్ని ఎదుర్కొంటోంది. హసీనా భారత్‌కు వచ్చిన తర్వాత మొహమ్మద్ యూనస్ నేతృత్వంలోని తాత్కాలిక ప్రభుత్వం ఇప్పుడు దేశాన్ని పాలిస్తున్నప్పటికీ, రాజకీయ అస్థిరత కొనసాగుతోంది. అమెరికా ప్రభుత్వం తన విదేశాంగ విధాన వ్యూహాల్లో భాగంగా వివిధ దేశాలలో ప్రజాస్వామ్యం, పాలన కార్యక్రమాలకు తరచుగా నిధులు సమకూరుస్తుంది. అలా భారత్‌లో ఓటింగ్ శాతం పెరగడానికి డబ్బు ఖర్చు చేస్తుంది. తద్వారా ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతం చేసుకుంటుంది. భారత్‌లాంటి ప్రజాస్వామ్య దేశాల్ని ప్రోత్సహించడం ద్వారా చైనా వంటి దేశాల ప్రభావాన్ని ఎదుర్కొనే అవకాశం ఉంటుంది.

## అమెరికా నుంచి అమృత్ సర్ కు..
## 116మంది భారత అక్రమ వలసదారుల రాక




అమృత్‌సర్: అమెరికా నుంచి భారత అక్రమ వలసదారులతో కూడిన రెండో విమానం శనివారం రాత్రి 11.30 గంటల సమయంలో అమృత్‌సర్ విమానాశ్రయంలో ల్యాండయింది. రాత్రి 10 గంటలకు రావాల్సిన ఈ విమానం ఆలస్యమైంది. ఈ విమానంలో 119 మంది వలసదారులను పంపుతామని అమెరికా అధికారులు ప్రకటించినా, 116 మంది మాత్రం వచ్చినట్లు అధికారులు తెలిపారు. వీరిలో అత్యధికంగా పంజాబ్‌కు చెందిన 65 మంది ఉన్నారు. ఆ తర్వాత హర్యానాకు చెందిన 33 మంది, గుజరాత్ నుంచి 8 మంది, యూపీ, గోవా, మహారాష్ట్ర, రాజస్తాన్‌ల నుంచి ఇద్దరు చొప్పున, హిమాచల్ ప్రదేశ్, జమ్మూకశ్మీర్ నుంచి ఒక్కొక్కరు చొప్పున ఉన్నారు. వీరంతా 18-30 ఏళ్ల మధ్య వారేనని అధికార వర్గాలు తెలిపాయి. అమెరికా నుంచి మొదటి విడతలో ఈ నెల 5న 104 మంది అక్రమ వలసదారులు భారత్‌కు రావడం తెలిసిందే.

## మహాకుంభమేళాపై లాలూ ప్రసాద్ యాదవ్ సంచలన వ్యాఖ్యలు




న్యూఢిల్లీ:మహాకుంభమేళాపై ఆర్జేడీ అధినేత లాలూప్రసాద్ యాదవ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. 'మహాకుంభమేళాకు అసలేమైనా అర్థం..పర్థం ఉందా..?అది ఓ అర్థం లేని వ్యవహారం' అని లాలూ అన్నారు. న్యూఢిల్లీ రైల్వేస్టేషన్‌లో జరిగిన తొక్కిసలాటలో 18 మంది దుర్మరణం చెందడం దురదృష్టకరమని వ్యాఖ్యానించే సందర్భంలో లాలూ మహా కుంభమేళాపై ఈ వ్యాఖ్యలు చేశారు. రైల్వేశాఖ విఫలమవడం వల్లే న్యూఢిల్లీ రైల్వేస్టేషన్‌లో తొక్కిసలాట జరిగిందన్నారు. రైల్వే మంత్రి దీనికి పూర్తిగా బాధ్యత వహించాల్సిందేనన్నారు.అయితే మహాకుంభమేళాపై లాలూ చేసిన వ్యాఖ్యలపై బీజేపీ నేతలు విరుచుకుపడుతున్నారు. ఈ వ్యాఖ్యలు హిందువులపై ఆర్జేడీ వైఖరిని స్పష్టం చేస్తున్నాయని బీహార్ బీజేపీ చీఫ్ మనోజ్‌శర్మ అన్నారు. బిహార్ ఎన్నికలు వస్తున్న వేళ ఓ వర్గం వారిని బుజ్జగించేందుకే లాలూ మహాకుంభమేళాను టార్గెట్ చేశారని శర్మ మండిపడ్డారు.

## తొక్కిసలాట జరిగినా ఏమీ మారలేదు..!మళ్లీ గందరగోళమే..



న్యూఢిల్లీ:దేశ రాజధాని న్యూఢిల్లీ రైల్వేస్టేషన్‌లో తొక్కిసలాట జరిగి 18 మంది మృతి చెందిన తర్వాత కూడా పరిస్థితి మారలేదు. మరుసటి రోజు ఆదివారం(ఫిబ్రవరి16) కూడా రైల్వేస్టేషన్‌లో గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి.దీనికి కారణం సీట్ల కోసం ప్రయాణికులు ముందు వెనుకా చూసుకోకుండా మిగిలిన వారిని తోసుకుంటూ వెళ్లి రైళ్లు ఎక్కడమే కారణం. శనివారం సాయంత్రం తొక్కిసలాట జరిగిన చోటుకు దగ్గర్లోనే ప్లాట్‌ఫాం నంబర్ 16 దగ్గర బీహార్ సంపర్క్ క్రాంతి రైలు కోసం ప్రయాణికులు మళ్లీ ఎగబడ్డారు.భారీ లగేజ్ పట్టుకుని ఒకరిని ఒకరు తోసుకుంటూ ఎలాగైనా రైలు ఎక్కేందుకు ప్రయత్నిస్తూ బీభత్సం సృష్టించారు. ఒక ముసలావిడనైతే ఎమర్జెన్సీ కిటికి నుంచి రైలులోకి నెట్టడానికి ప్రయత్నించగా ఆమె అందులో ఇరుక్కుపోయిందంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. రైలు డోర్ దగ్గర ఆ ముసలావిడ ఎక్కలేని పరిస్థితి ఉండడం వల్లే ఆమెను ఎమర్జెన్సీ కిటికీ నుంచి నెట్టారు.ఇంతేకాకుండా దర్భంగా వెళ్లే రైలు ప్లాట్‌ఫాంపైకి రాగానే రైలులోకి ఎక్కేందుకు రిజర్వేషన్‌లేని, రిజర్వేషన్ కన్ఫామ్ కాని ప్రయాణికులు ఒక్కసారిగా ఎగబడ్డారు. ఎమర్జెన్సీ కిటీకిలో నుంచి లగేజ్‌లను విసురుతూ సీట్లు ముందుగానే ఆపేందుకు ప్రయత్నించారు.ఈ క్రమంలోనే అడ్డొచ్చిన వారిని నెట్టివేయడం గందరగోళానికి దారి తీసింది. ఈ పరిస్థితుల నేపథ్యంలో అక్కడ రైల్వేప్రొటెక్షన్ ఫోర్స్(ఆర్పీఎఫ్)కు సంబంధించిన ఒక్క పోలీసు లేకపోవడం న్యూఢిల్లీ రైల్వేస్టేషన్‌లో ఉన్న దారుణమైన పరిస్థితులను అద్దం పడుతోందన్న విమర్శలు వినిపిస్తున్నాయి.

# కట్టుబడినందుకు కట్టడి చేశారు

### అసోసియేటెడ్ ప్రెస్‌ను బహిష్కరించిన ట్రంప్ !
### అధ్యక్ష భవనం, ఎయిర్‌ఫోర్స్ వన్ విమానంలోకి అనుమతి నిరాకరణ
### 'గల్ఫ్ ఆఫ్ మెక్సికో'అనే పాత పేరుకే కట్టుబడినందుకు ఆగ్రహించిన ప్రభుత్వం




అమెరికాలో దాదాపు వందకు పైగా సంచలనాత్మక కార్యనిర్వాహక ఉత్తర్వులు జారీచేసిన డొనాల్డ్ ట్రంప్ అక్కడి అసోసియేటెడ్ ప్రెస్ వార్తాసంస్థపై కత్తిగట్టారు. అమెరికా తీరప్రాంతమైన 'గల్ఫ్ ఆఫ్ మెక్సికో'పేరును 'గల్ఫ్ ఆఫ్ అమెరికా'గా మారుస్తూ ట్రంప్ నిర్ణయం తీసుకున్నారు. అయినాసరే పాత పేరునే తమ రోజువారీ వార్తల్లో, కథనాల్లో వినియోగిస్తామని అసోసియేటెడ్ ప్రెస్ (ఏపీ) కరాఖండీగా చెప్పింది. దీంతో అధ్యక్షుడి నిర్ణయాన్నే బేఖాతరు చేస్తారా అన్న ఆగ్రహంతో ట్రంప్ పాలనాయంత్రాంగం శుక్రవారం నుంచి ఏపీ పాత్రికేయులకు అధ్యక్షభవనం, ఎయిర్‌ఫోర్స్ వన్ అధ్యక్ష విమానంలో రిపోర్టింగ్ కోసం అనుమతి నిరాకరించింది. అన్ని దేశాల్లో దినపత్రికలు, మేగజైన్‌లు, ఇతర వార్తాసంస్థలకు రోజువారీ వార్తలు, కథనాలు అందించే ప్రపంచంలో అతిపెద్ద న్యూస్‌ఏజెన్సీల్లో ఏపీ కూడా ఒకటి. ఇంతటి కీలకమైన బాధ్యతలు నిర్వర్తించే తమ ప్రతినిధులను అధ్యక్షభవనం వంటి ముఖ్యమైన చోటుకు రానివ్వకపోవడంపై 'ఏపీ'తీవ్ర అభ్యంతరం వ్యక్తంచేసింది. ఇది వార్తాస్వేచ్ఛను అడ్డుకోవడమేనని వ్యాఖ్యానించింది. దీనిపై ట్రంప్ ప్రభుత్వం స్పందించింది. "అధ్యక్షుని నిర్ణయాన్ని బేఖాతరు చేయడమంటే వార్తల్లో విభజన తెచ్చే సాహసం చేయడమే. పైగా తప్పుడు విషయాన్ని అందరికీ చేరవేయడమే. అధ్యక్షుని నిర్ణయానికి గౌరవం ఇవ్వని వ్యక్తులకు వైట్‌హౌస్‌లో, ఎయిర్‌ఫోర్స్ వన్ విమానంలో తగు స్థానం లేదు. ఆ స్థానాన్ని ఇన్నాళ్లూ వైట్‌హౌస్‌లోకి రాలేక రిపోర్టింగ్ చేయలేకపోయినా ఇతర మీడియా ప్రతినిధులకు కల్పిస్తాం"అని వైట్‌హౌస్ డెప్యూటీ చీఫ్ ఆఫ్ స్టాఫ్ టేలర్ బుడోవిచ్ వాదించారు. దీనిపై ఏపీ మళ్లీ స్పందించింది. "అమెరికన్ వినియోగదారులను మినహాయిస్తే ప్రపంచవ్యాప్తంగా ఉన్న మా వినియోగదారులకు 'గల్ఫ్ ఆఫ్ మెక్సికో'అనే పేరు వాస్తవం. ఆ దృక్కోణంలో పాత పేరుకే కట్టుబడి ఉన్నాం. ఈ విషయంలో అధ్యక్షుడు కార్యనిర్వాహక ఉత్తర్వును ధిక్కరించినట్లుగా భావించకూడదు"అని ఏపీ స్పష్టంచేసింది.

### దశాబ్దాలుగా పూల్ రిపోర్టర్‌గా..

ప్రముఖ మీడియా సంస్థల కొద్దిపాటి మీడియా ప్రతినిధులు, కెమెరామెన్‌లకు మాత్రమే వైట్‌హౌస్, ఎయిర్‌ఫోర్స్ వన్ వంటి కీలక ప్రదేశాల్లోకి అనుమతిస్తారు. ఇది దశాబ్దాలుగా కొనసాగుతోంది. నాటి అమెరికా అధ్యక్షుడు జేమ్స్ ఏ గార్‌ఫీల్డ్ హత్యోదంతం తర్వాత కొద్దిమంది మీడియా వాళ్లనే అనుమతించడం మొదలెట్టారు. ఇది 1881 ఏడాదినుంచి మొదలైంది. ఈ మీడియా బృంద సభ్యులను పూల్ రిపోర్టర్ అంటారు. 'ఏపీ'ప్రతినిధి చాన్నాళ్లుగా ఇలా పూల్ రిపోర్టర్‌గా కొనసాగుతున్నారు. తమను లోపలికి అనుమతించకపోవడం పూర్తి వివక్షాపూరిత నిర్ణయం అని ఏపీ ప్రతినిధి ఒకరు ఆగ్రహం వ్యక్తంచేశారు. ప్రభుత్వ నిర్ణయాన్ని కోర్టులో సవాల్ చేయాలని 'ఏపీ'భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఒక్క ఏపీనే బయటకు గెంటేయడంపై వైట్‌హౌస్‌లోని 'ది వైట్‌హౌస్ కరస్పాండెంట్స్ అసోసియేషన్(డబ్ల్యూహెచ్‌సీఏ)'తీవ్ర అభ్యంతరం వ్యక్తంచేసింది. "ప్రస్తుతానికైతే ఏపీకి బదులు రొటేషన్‌లో భాగంగా వేరే ప్రతినిధికి అవకాశం కల్పిస్తాం. సాధారణంగా ప్రతి రోజూ రొటేషన్‌లో ఏపీకి అవకాశం ఉంటుంది. కానీ ఇలా ఏకపక్షంగా ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం అమెరికా రాజ్యాంగాన్ని ఉల్లంఘించడమే. భావప్రకటనా స్వేచ్ఛకు భంగం వాటిల్లజేస్తూ ప్రభుత్వం సెన్సార్‌షిప్‌కు తెరలేపుతోంది"అని డబ్ల్యూహెచ్‌సీఏ ఒక ప్రకటనలో తెలిపింది.

# ఆఫ్రికాను చీలుస్తూ... ఆరో మహాసముద్రం

### శరవేగంగా పుట్టుకొస్తోంది
### టెక్టానిక్ ప్లేట్ల కదలికలే కారణం
### విడిపోనున్న ఆఫ్రికా తూర్పు ప్రాంతం
### నడుమ ఖాళీలోకి అపార జలరాశి
### పలు దేశాలకు కొత్తగా తీర రేఖలు



మహాసముద్రాలు ఐదు అని చిన్నప్పుడు చదువుకున్నాం. కానీ ఆరు అని మార్చుకోవాల్సిన పరిస్థితులు తలెత్తుతున్నాయి. ఎందుకంటే ఆఫ్రికా ఖండాన్ని రెండుగా చీలుస్తూ శరవేగంగా ఆరో మహాసముద్రం పుట్టుకొస్తోంది. ఆ క్రమంలో అక్కడి పలు దేశాలను ఆఫ్రికా నుంచి విడదీయనుంది. మరికొన్నింటిని కొత్తగా సముద్ర తీర దేశాలుగా మార్చేయనుంది. ఆఫ్రికా దిగువన జరుగుతున్న టెక్టానిక్ ప్లేట్ల కదలికల వల్ల ఇది తప్పదన్నది తెలిసిన విషయమే అయినా, అందుకు కోట్లాది ఏళ్లు పట్టవచ్చని ఇప్పటిదాకా భావించారు. కానీ తాజా పరిణామాలు చూస్తుంటే ఆరో మహాసముద్రం ఆవిర్భావానికి మహా అయితే కొన్ని వేల ఏళ్ల కంటే ఎక్కువ సమయం పట్టకపోవచ్చని పరిశోధకులు బల్ల గుద్ది చెబుతున్నారు! టెక్టానిక్ ఫలకాల కదలికల కారణంగా ఆఫ్రికా ఖండం నిలువునా చీలిపోతోంది. వేలాది ఏళ్లుగా స్థిరంగా జరుగుతూ వస్తున్న ఈ పరిణామం కొంతకాలంగా అనూహ్య రీతిలో వేగం పుంజుకుంది. ఆఫ్రికా ఖండం దిగువన నుబియన్, సోమాలీ, ఖండాంతర టెక్టానిక్ ప్లేట్లలో జరుగుతున్న కదలికలే దీనికి ప్రధాన కారణం. అవి ఏటా ఏకంగా దాదాపు ఒక సెంటీమీటర్ మేరకు దూరం జరుగుతున్నాయి! ఈస్ట్ ఆఫ్రికన్ రిఫ్ట్ సిస్టం (ఈఏఆర్ఎస్)గా పిలిచే ఈ ప్రాంతం ఇది మొజాంబిక్ నుంచి ఇథియోపియా, కెన్యా, టాంజానియా మీదుగా ఎర్రసముద్రం దాకా వేలాది కిలోమీటర్ల మేర విస్తరించింది. దాని పొడవునా భూగర్భంలో వేలాది ఏళ్లుగా అతి నెమ్మదిగా సాగుతూ వస్తున్న నిరంతర టెక్టానిక్ కదలికల పరిణామం కొన్నాళ్లుగా స్పీడందుకుంది. తూర్పు ఆఫ్రికాను నిలువునా చీలుస్తోంది. ఫలితంగా చివరికి తూర్పు ఆఫ్రికా క్రమంగా మిగతా ఖండం నుంచి పూర్తిగా విడిపోనుంది. వాటి మధ్య ఏర్పడే ఖాళీలో ఏకంగా 10 వేల బిలియన్ గ్యాలన్ల పై చిలుకు అపార జలరాశి నిండిపోయి సరికొత్త మహాసముద్రంగా రూపుదిద్దుకోనుంది. ఇందుకు సంబంధించిన నిదర్శనాలు ఇప్పటికే కొట్టొచ్చినట్టు కనిపిస్తున్నాయి. ఇథియోపియాలో 2005 నాటికే ఏకంగా 60 మైళ్ల పొడవున లోతైన గుంత ఏర్పడింది. ఇది పలుచోట్ల ఏకంగా 20 మీటర్ల పై చిలుకు లోతుంది! 2018లో కెన్యాలో కూడా ఇలాంటి భారీ పగుళ్లు పుట్టుకొచ్చాయి.

కారణాలెన్నో...

టెక్టానిక్ కదలికలతో పాటు భూమి లోపలి పొరల్లోని శిలాజ ద్రవం తూర్పు ఆఫ్రికా చీలికను మరింత వేగవంతం చేస్తోంది. క్రమంగా లోపలి పొర పూర్తిగా పగుల్లిచ్చి భారీ లోయల పుట్టుకకు దారితీస్తుంది. అగ్నిప్రమాద కార్యకలాపాలను పెంచుతుంది. 2005లో ఇథియోపియాలో కేవలం కొన్ని వారాల వ్యవధిలోనే ఏకంగా 420కి పైగా భూకంపాలు నమోదయ్యాయి. ఈ పరిణామం సైంటిస్టులతో పాటు పరిశోధకులను కూడా ఎంతగానో ఆశ్చర్యపరిచింది. ఆఫ్రికా ఖండం దిగువ భూ ఫలకాల్లో మార్పులు శరవేగంగా జరుగుతున్నాయనేందుకు ఇది తిరుగులేని నిదర్శనమని వారంటున్నారు. ఇకపై ఆఫ్రికాలో మరిన్ని భూకంపాలు, అగ్నిపర్వతాల పేలుళ్ల వంటి పరిణామాలను చూడనున్నామని తులానే వర్సిటీ జియో సైంటిస్టు సింథియా ఎబింగర్ చెప్పుకొచ్చారు.

అట్లాంటిక్ ఇలాగే పుట్టింది...

మహాసముద్రాల్లో వయసురీత్యా అట్లాంటిక్ అన్నింటికంటే చిన్నది. ప్రస్తుత ఆఫ్రికా ఖండం తరహా పగుళ్లే లక్షలాది ఏళ్ల క్రితం దాని పుట్టుకకు దారితీసినట్టు సైంటిస్టులు చెబుతారు. తర్వాత మళ్లీ ఇంతకాలానికి మరో మహాసముద్రం పుట్టుకకు దారి తీయగల స్థాయిలో ఓ ఖండం నిలువునా చీలుతోంది. మహాసముద్రాల ఆవిర్భావ క్రమాన్ని అర్థం చేసుకునేందుకు ఇది చాలా అరుదైన అవకాశమని సైంటిస్టులు అంటున్నారు.

కొత్త ఖండం కూడా...

ఆఫ్రికా చీలిక ఆరో మహాసముద్రంతో పాటు కొత్త ఖండం పుట్టుకకు కూడా దారితీయనుంది. ఎందుకంటే సోమాలియా, కెన్యా, టాంజానియా వంటి దేశాలు ఆఫ్రికా నుంచి పూర్తిగా విడిపోతాయి. ఆరో సముద్రం ఆ మధ్యలో విస్తరిస్తుంది.

లక్షల్లో నిర్వాసితులు...

వాతావరణ మార్పుల దెబ్బకు ఆఫ్రికా ఖండంలో ఇప్పటికే 1.5 కోట్ల మందికి పైగా నిర్వాసితులయ్యారు. ఆ ఖండంలో ఏర్పడుతున్న చీలిక వల్ల పలు దేశాల్లో జీవజాలం తీవ్రంగా ప్రభావితం అవుతుంది. దాంతో మొత్తంగా వాటి ఆర్థిక పరిస్థితులే తారుమారు కానున్నాయి. దాంతో పొట్ట చేత పట్టుకుని వలస వెళ్లే వారి సంఖ్య ఊహాతీతంగా పెరిగిపోనుంది. కొత్త మహాసముద్రం ఆఫ్రికా భౌగోళిక స్వరూపాన్నే సమూలంగా మార్చనుంది. పలు దేశాల ఆర్థిక, పర్యావరణ, మౌలిక వ్యవస్థలనే తలకిందులు చేయనుంది. చుట్టూ భూభాగాలతో కూడిన జాంబియా, ఉగాండా వంటి దేశాలు కొత్త సముద్ర తీర ప్రాంతాలు మారిపోతాయి. దాంతో కొత్త వర్తక మార్గాలు, ఆ దేశాల్లో నౌకాశ్రయాల వంటివి పుట్టుకొస్తాయి. అలా ప్రాంతీయ ఆర్థిక వ్యవస్థలే సమూలంగా మారిపోతాయి. సరికొత్త సముద్ర వాతావరణ పరిస్థితులు కొత్త ఆవాస ప్రాంతాలుగా మారతాయి. ఈ పరిణామం జీవవైవిధ్యంలో చెప్పుకోదగ్గ మార్పులకు దారి తీస్తుంది. అదే సమయంలో సముద్రమట్టంలో పెరుగుదల మరింత వేగంపుంజుకుంటుంది. భూభాగాల్లో మార్పుచేర్పులు చోటుచేసుకుంటాయి. అంతేగాక పలుచోట్ల తరచుగా తీవ్ర భూకంపాలు సంభవించవచ్చు. ఇలాంటి పరిణామాల వల్ల వచ్చిపడే తీవ్రమైన రిస్కులను ఎదుర్కొనేందుకు పలు దేశాలు ఇప్పటినుంచే సిద్ధపడాల్సి ఉంటుంది. కొత్త మహాసముద్రం ఆవిర్భావం వేలాది ఏళ్ల తర్వాత జరిగినా ఆ క్రమంలో తలెత్తే పరిణామాలు ఆఫ్రికా ఖండంపై సమీప భవిష్యత్తు నుంచే కొట్టొచ్చినట్టుగా కన్పించడం మొదలవుతుంది. భూగోళం నిరంతరం పరిణామం చెందుతున్న తీరుకు ఈ పరిణామం మరో తాజా ఉదాహరణ. దీని ప్రభావాలను పూర్తిగా అర్థం చేసుకునే ప్రయత్నంలో భూభౌతిక శాస్త్రవేత్తలు ఇప్పటికే తలమునకలయ్యారు. ఎందుకంటే తూర్పు ఆఫ్రికాలో జరుగుతున్నది కేవలం భౌగోళికపరమైన మార్పు మాత్రమే కాదు. సుదూర భవిష్యత్తులో మరిన్ని ఖండాలు విడిపోయి కొత్త మహాసముద్రాల పుట్టుక వంటివి జరిగి చివరికి మనకిప్పుడు తెలిసిన ప్రపంచమే సమూలంగా, శాశ్వతంగా మారిపోతుందనడానికి తిరుగులేని నిదర్శనం. ఆరో మహాసముద్రం ఆవిర్భావంతో ప్రపంచ భౌగోళిక స్వరూపంతో పాటు పర్యావరణ వ్యవస్థలు కూడా సమూల మార్పులకు లోనవడం ఖాయమని భూచరితక శాస్త్రవేత్తలు కుండబద్దలు కొడుతున్నారు.

# శ్వేతసౌధంలో ట్రంప్ మగ్‌షాట్

### అరెస్టునాటి ఫొటోనే ఫ్రేమ్ కట్టి మరీ వైట్‌హౌస్‌లో తగిలించుకున్న వైనం



ఏదైనా కేసులో ఒక నేత అరెస్ట్ అయితే ఆ విషయాన్ని పత్రికా సమావేశంలోనో, మరే సందర్భంలోనో ప్రస్తావిస్తే ఆ నేతకు అస్సలు నచ్చదు. అసలు తనను అన్యాయంగా అరెస్ట్ చేశారని అంతెత్తున లేచి ఖండిస్తారు. అరెస్టునాటి ఫొటోలను ఒకవేళ మళ్లీ ఆయన ముందే పెడితే ఉగ్రరూపం దాల్చినా ఆశ్చర్య పోనక్కర్లేదు. అలాంటిది తెంపరితనానికి మారుపేరుగా నిలిచిపోయిన అగ్రరాజ్యానికి అధినేత డొనాల్డ్ ట్రంప్ ఇంకెలా స్పందిస్తారో అని చాలా మంది భావించడం సహజం. కానీ అలాంటి ఆలోచనలకు పటాపంచలు చేస్తూ, విభిన్నంగా ట్రంప్ తన అరెస్ట్ నాటి ఫొటోను పెద్ద సైజులో తీయించి చక్కగా బంగారు రంగు ఫ్రేమ్ కట్టి ఏకంగా అధ్యక్షభవనంలోనే తగిలించారు. అది కూడా ఎక్కడో కనిపించనట్లు ఓ మూలన కాకుండా నేరుగా కార్యనిర్వాహక ఉత్తర్వులు జారీచేసే ఓవల్ ఆఫీస్ గోడకే తగిలించారు. రెండ్రోజుల క్రితం అమెరికా పర్యటనకు వెళ్లిన భారత ప్రధాని నరేంద్ర మోదీ వైట్‌హౌస్‌కు వెళ్లినప్పుడు అక్కడి మీడియా కెమెరామెన్‌లు ఓవల్ ఆఫీస్ అంతటినీ తమ కెమెరాల్లో బంధించిన వేళ ఈ మగ్‌షాట్ ఫొటోఫ్రేమ్ విషయం వెలుగులోకి వచ్చింది.

ఏమిటీ మగ్‌షాట్ ?

2020లో అమెరికా అధ్యక్ష ఎన్నికలకు సంబంధించి జార్జియా రాష్ట్రంలో ఫలితాలను తారుమారు చేసేందుకు ప్రయత్నించారన్న ఆరోపణలపై నాటి రిపబ్లికన్ అధ్యక్ష అభ్యర్థి ట్రంప్‌ను అరెస్ట్‌చేశారు. ఆ సందర్భంగా 2023 ఆగస్ట్‌లో జార్జియా రాష్ట్రంలోని ఫుల్టన్ కౌంటీ జైలుకు వచ్చి ట్రంప్ లొంగిపోయారు. కస్టడీలోకి తీసుకునే ముందు అరెస్ట్ అయిన నిందితుడి ముఖం స్పష్టంగా తెలిసేలా దగ్గరి ఫొటో అంటే మగ్ షాట్‌ను నిబంధనల ప్రకారం తీసుకుంటారు. ట్రంప్ ఫొటో సైతం అలాగే తీశారు. మాజీ అధ్యక్షుడిని ఇలా మగ్‌షాట్ తీయడం అమెరికా చరిత్రలో ఇదే తొలిసారి. దీంతో ట్రంప్ మగ్‌షాట్ ఆన్‌లైన్‌లో విపరీతంగా వైరల్ అయింది. ఆ ఫొటోను ఆనాడు ప్రఖ్యాత న్యూయార్క్ పోస్ట్ సైతం ఫ్రంట్‌పేజీలో ప్రచురించింది. ఆ ఫ్రంట్‌పేజీ కటౌట్‌నే ట్రంప్ ఫ్రేమ్ కట్టించారు. మగ్‌షాట్‌పై నాటి అధికార డెమొక్రాట్లు, నాటి అధ్యక్షుడు జో బైడెన్ వ్యంగ్య వ్యాఖ్యలు చేశారు. అయితే ట్రంప్‌కు మద్దతుగా ఇదే మగ్‌షాట్ ఫొటోలను ఆన్‌లైన్‌లో ప్రచారానికి రిపబ్లికన్ నేతలు వాడుకున్నారు. తాజాగా మగ్‌షాట్‌ను వైట్‌హౌస్‌లో ఫ్రేమ్ కట్టిన విషయం అందరికీ తెలియడంతో వైట్‌హౌస్ డెప్యూటీ చీఫ్ ఆఫ్ స్టాఫ్ డాన్ స్కావినో ఒక పోస్ట్‌చేశారు. "హ్యాపీ వేలంటైన్ డే. అందమైన ఓవల్ ఆఫీస్‌లోకి మీకందరికీ స్వాగతం"అని 'ఎక్స్'లో ఒక పోస్ట్‌చేశారు. ఈ ఫొటోఫ్రేమ్‌ను మాజీ అమెరికా అధ్యక్షుడు జార్జ్ వాషింగ్టన్, ఫ్రాంక్లిన్ రూజ్‌వెల్ట్‌ల ఫొటోల సమీపంలో తగిలించారు. ఆనాడు అరెస్ట్ అయిన వెంటనే పూచీకత్తు మీద ట్రంప్ విడుదలయ్యారు. ఎలాగూ ఫొటో వైరల్‌గా మారడంతో దీనిని వ్యాపారవస్తువుగా ట్రంప్ మార్చేశారు. స్వయంగా ఆయన తన మగ్‌షాట్ ఫొటోల విక్రయం ద్వారా దాదాపు రూ.61 కోట్లు ఆర్జించారు. టీ-షర్ట్‌లు మొదలు డిజిటల్ ట్రేడింగ్ కార్డుల దాకా అన్నింటిపైనా ఈ మగ్‌షాట్‌నే ముద్రించారు.



# పెళ్లి తర్వాత మళ్లీ చెలరేగుతోందిగా

ఆప్ నాయకుడు రాఘవ్ చద్దాను పెళ్లాడాక పరిణీతి చోప్రా కొంత స్తబ్ధుగా ఉన్న సంగతి తెలిసిందే. ప్రేమ వివాహం తర్వాత కొంతకాలంగా గ్లామరస్ ఫోటోషూట్లకు బ్రేక్ పడింది. కానీ ఇప్పుడు మళ్లీ యథావిధిగా ఈ బ్యూటీ వరుస ఫోటోషూట్లతో విరుచుకుపడుతోంది. పారీ తనదైన గ్లామర్ ని ఎలివేట్ చేస్తూ వరుస ఫోటోషూట్లలో పాల్గొంటోంది. తాజాగా పారి ఒక భారీ లాంచ్ ఈవెంట్‌లో కనిపించింది. ఆ సమయంలో తన యూనిక్ లుక్ అందరి దృష్టిని ఆకర్షించింది. నిజానికి పరిణీతి ఫ్యాషన్ గేమ్ ఇటీవల పెద్ద చర్చగా మారింది. పరిణీతి ఆల్ క్లాసిక్ బ్లాక్ లుక్ లో అందరి దృష్టిని ఆకర్షించింది. మోనోక్రోమ్ స్టైల్‌తో ఆఫ్ షోల్డర్ మినీ డ్రెస్‌లో పారీ ప్రత్యేకంగా కనిపించింది. ఈ లుక్ కి తగ్గట్టే ఎంపిక చేసుకున్న ఆభరణాలు ఆకట్టుకున్నాయి. ఇంతకుముందు పరిణీతి బ్రౌన్ బాడీకాన్ డ్రెస్‌లో ఫోటో షూట్ లో పాల్గొంది. ఆఫ్ షోల్డర్ ప్యాటర్న్ ఫిగర్ గ్రేజింగ్ స్టైల్ ఎంతో ఆకట్టుకుంది. ఆసక్తికరంగా పరిణీతి మేకప్ లెస్ రూపంలో కనిపిస్తోంది. వేదికలపై అనవసర హంగామాను సృష్టించేందుకు ఈ భామ అస్సలు ఇష్టపడదు. పరిణీతి నెక్ట్స్ ఏంటి? అంటే... ఈ భామ కొంతకాలంగా సినిమాలకు దూరంగా ఉంది. కొత్తగా పెళ్లయింది గనుక పారీ తన భర్త కోసం విలువైన సమయాన్ని వెచ్చిస్తోంది. ఇంతలోనే ఈ బ్యూటీ తిరిగి నటనలోకి రీఎంట్రీ ఇచ్చేందుకు రెడీ అవుతోంది. ప్రముఖ దర్శకనిర్మాతలతో మంతనాలు సాగిస్తోందని సమాచారం.



# నష్టాల్లో మలయాళ పరిశ్రమ..?




కంటెంట్ ఉన్న సినిమాలు అందిస్తూ భాషతో సంబంధం లేకుండా ప్రేక్షకాదరణ పొందుతున్న పరిశ్రమ మలయాళ పరిశ్రమ. అక్కడ సినిమాలు ఎక్కువగా కథాబలంతోనే తెరకెక్కుతాయి. కమర్షియల్ సినిమాలు చాలా తక్కువ ప్రాధాన్యత ఉంటుంది. ఐతే అలాంటి మలయాళ పరిశ్రమ కూడా నష్టాల్లో నడుస్తుంది. వందల కొద్దీ సినిమాలు రిలీజ్ అవుతున్నా వాటిలో పదుల సంఖ్యలో సినిమాలు సక్సెస్ అవ్వడం పరిశ్రమకు భారీ నష్టాలు వచ్చేలా చేస్తుంది. / అంతేకాదు సినిమా నిర్మాణ వ్యయం కూడా బాగా పెరుగుతుందని తెలుస్తుంది. 50 కోట్లతో తీయాల్సిన వంద కోట్ల పైన బడ్జెట్ పెట్టేస్తున్నారు. ఇది ఇలానే కొనసాగితే పరిశ్రమ మనుగడే ప్రమాదమని సినీ విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు. మిగతా భాషలతో పోలిస్తే మలయాళంలోనే తక్కువ బడ్జెట్ సినిమాలు తెరకెక్కిస్తారు. ఐతే అక్కడ సినీ పరిశ్రమ 30 శాతం పన్ను కడుతుంది. మిగతా ఎక్కడ ఇంత పన్ను శాతం లేదు. అదీగాక స్టార్స్ రెమ్యునరేషన్ కూడా చుక్కల్లో ఉంటున్నాయి. సినిమా బడ్జెట్ లో సగానికి పైగా రెమ్యునరేషన్ కోసమే ఖర్చు అవుతుంది. అందుకే నిర్మాతల మండలితో పాటు సినిమా పరిశ్రమకు సంబందించిన అన్ని వర్గాల నుంచి మార్పు రావాలని కోరుతున్నారు. ఇలానే కొనసాగితే పరిశ్రమ మరింత నష్టం వాటిల్లుతుందని రెమ్యునరేషన్ విషయాల్లో మార్పులు చేయకపోతే జూన్ 1 నుంచి షూటింగులు కూడా నిలిపివేయాలని అనుకుంటున్నారట. అంతేకాదు పరిశ్రమకు సంబంధించిన అన్ని విషయాల మీద సరైన నిర్ణయాలు తీసుకోవాలని.. వీటికి ప్రభుత్వ సహకారం కోరాలని అనుకుంటున్నారు. ఈ క్రమంలో ముఖ్యమంత్రికి, మంత్రులకు వినతి పత్రాన్ని సమర్పించాలని పరిశ్రమ పెద్దలు నిర్ణయించారు. మలయాళ పరిశ్రమ అంటే కథాబాలం ఉన్న సినిమాలని అందరు భావిస్తారు. ఐతే అక్కడ కూడా నిర్మాణ వ్యయం అధికమవుతుందని నిర్మాతలు వాపోతున్నారు. ముఖ్యంగా సినిమా ప్రొడక్షన్ కన్నా స్టార్ రెమ్యూనరేషన్ ఇంకా మిగతా రెమ్యునరేషన్ ల వల్లే నిర్మాణ వ్యయం పెరుగుతుంది. ఐతే ఇది అన్ని పరిశ్రమల్లో ఉన్నా మలయాళం పరిశ్రమ మీద మరింత ఎఫెక్ట్ పడేలా చేస్తుందని వారు అంటున్నారు. అంతేకాదు అక్కడ పన్ను విధానంలో మార్పు కోసం ప్రభుత్వ సహకారం కూడా కోరుతున్నారు. మలయాళ సినిమాలు థియేట్రికల్ రిజల్ట్ ఎలా ఉన్నా అక్కడ నుంచి వచ్చే ప్రతి సినిమాకు ఓటీటీలో మంచి డిమాండ్ ఉంటుంది. ఐతే అక్కడ వందల సంఖ్యల్లో రిలీజ్ అవుతున్న సినిమాలకు పదుల సంఖ్యల్లో సక్సెస్ పర్సంటేజ్ ఉంది. అందుకే పరిశ్రమ బాగు పడాలంటే కఠిన నిర్ణయాలు తీసుకోవాలని సినీ పెద్దలు, నిర్మాతల మండలి చెబుతున్నారు.

# ‘విశ్వంభర’ మెగా మాస్ ట్రీట్.. గెట్ రెడి!




చిరంజీవి హీరోగా వశిష్ట దర్శకత్వంలో తెరకెక్కుతున్న భారీ సోషియో ఫాంటసీ ఎంటర్‌టైనర్ విశ్వంభర షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. ఇప్పటికే విడుదలైన టీజర్ సినిమాపై అంచనాలను అమాంతంగా పెంచగా, ప్రస్తుతం హైదరాబాద్ శంకర్ పల్లి వద్ద ఓ భారీ సెట్లో చిరంజీవి ఇంట్రడక్షన్ సాంగ్‌ను చిత్రీకరిస్తున్నారు. ఈ పాట కోసం ఎ.ఎస్. ప్రకాష్ ప్రత్యేకంగా గ్రాండ్ సెట్ ను రెడీ చేయగా, శోభీ మాస్టర్ కొరియోగ్రఫీ అందిస్తున్నారు. / ఇంట్రో సాంగ్‌కి ఎంఎం కీరవాణి మాస్ మ్యూజిక్ అందించగా, రామజోగయ్య శాస్త్రి అందమైన సాహిత్యాన్ని రాశారు. ఈ పాట చిరంజీవి అభిమానులను ఖచ్చితంగా ఉర్రూతలూగించనుందని మేకర్స్ చెబుతున్నారు. తాజాగా విడుదలైన స్టిల్‌లో మెగాస్టార్ స్టైలిష్ షేడ్స్‌తో కార్ నుంచి దిగుతూ మాస్ లుక్‌లో అదిరిపోయేలా కనిపిస్తున్నారు. ఈ లుక్ చిరు అభిమానులకు మంచి కిక్ ఇచ్చిందని చెప్పవచ్చు. దర్శకుడు వశిష్ట తన డ్రీమ్ ప్రాజెక్ట్‌గా విశ్వంభరని తీర్చిదిద్దుతున్నారు. తొలి సినిమాగా బింబిసార బ్లాక్‌బస్టర్ హిట్‌ను అందించిన ఈ దర్శకుడు, చిరంజీవితో కలిసి మరొక విజువల్ స్పెక్టాకిల్ ఇవ్వాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. కథానాయకుడిగా చిరంజీవి ఉండటంతో ఈ ప్రాజెక్ట్‌పై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ చిత్రంలో త్రిష కృష్ణన్, ఆశికా రంగనాథ్ హీరోయిన్లుగా నటిస్తుండగా, బాలీవుడ్ నటుడు కునాల్ కపూర్ ఓ కీలక పాత్రలో కనిపించనున్నారు. సినిమాటోగ్రాఫర్‌గా ఛోటా కె నాయుడు తన అనుభవంతో విజువల్ రిచ్‌నెస్‌ను తెరపై అందించనున్నారు. అత్యున్నత స్థాయి గ్రాఫిక్స్, విజువల్ ఎఫెక్ట్స్‌తో ఈ సినిమా ప్రేక్షకులకు విభిన్నమైన అనుభూతిని ఇవ్వనుంది. యూవీ క్రియేషన్స్ బ్యానర్‌పై విక్రమ్, వంశీ, ప్రమోద్ ఈ చిత్రాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. పాన్ ఇండియా లెవెల్‌లో రూపొందుతున్న ఈ చిత్రం, భారీ యాక్షన్ సీక్వెన్స్, గ్రాండ్ విజువల్స్‌తో థియేటర్లలో అద్భుత అనుభూతిని కలిగించబోతోందని యూనిట్ చెబుతోంది. విశ్వంభర సినిమా విడుదలకు ఇంకా సమయం ఉండగానే, ఈ ఇంట్రో సాంగ్ హైప్ సినిమాపై అంచనాలను రెట్టింపు చేసింది. మరి సినిమా రిలీజ్ అనంతరం ఎలాంటి వండర్స్ క్రియేట్ చేస్తుందో చూడాలి.

# పాన్ ఇండియా చిత్రంలో స్వాతి!



యంగ్ హీరో నిఖిల్ హీరోగా పాన్ ఇండియాలో %-%స్వయంభు%-% తెరకెక్కుతోన్న సంగతి తెలిసిందే. భారీ వార్ ఎపిక్ చిత్రంగా భరత్ కృష్ణమార్య తెరకెక్కిస్తున్నారు. ప్రస్తుతం సినిమా సెట్స్ లో ఉంది. ఇప్పటికే చాలా భాగం షూటింగ్ కూడా పూర్తయింది. చోళ సామ్రాజ్యానికి సంబంధించిన కథ కావడంతో భారీ వార్ సన్నివేశాలున్నాయి. వందలాంది ..వేలాది మధ్య ఈ వార్ సన్నివేశాలు సినిమాకి ప్రత్యేక ఆకర్షణగా నిలవబోతున్నాయి. / వెండి తెరపై మరో బాహుబలిని చూస్తామన్న అంచనాలు భారీగా ఉన్నాయి. ఈసినిమా కోసం నిఖిల్ ప్రత్యేకంగా కత్తి యుద్ధం, గుర్రపుస్వారీలో తర్ఫీదు పొందాడు. ఇందులో నిఖిల్ కి జోడీగా సంయుక్తా మీనన్, నభానటేష్ నటిస్తున్నారు. వాళ్లపైనా కీలక సన్నివేశాలున్నాయి. సినిమా కోసం వారు కూడా వార్ సన్నివేశాలకు సంబంధించి కొంత ట్రైనింగ్ కూడా తీసుకున్నారు. ఇప్పటికే షూటింగ్ ముగింపు దశకు కూడా చేరుకుంది. ఈ నేపథ్యంలో మరో ఇంట్రెస్టింగ్ విషయం లీకైంది. ఇందులో ఓ కీలక పాత్రకు కలర్స్ స్వాతిని ఎంపిక చేసారట. అమ్మడు ఇందులో ఓపవర్ ఫుల్ పాత్రలో కనిపించనుందట. చిత్రీకరణ ముగింపు దశలో స్వాతి పేరు తెరపైకి రావడం ఆసక్తికరంగా మారింది. వాస్తవానికి ఆ పాత్రకు ఓ కొత్త నటిని తీసుకోవాలనుకున్నారట. కానీ ఆ పాత్రకు స్వాతి కూడా సెట్ అవుతుందని భావించి అమెని ఎంపిక చేసినట్లు వినిపిస్తుంది. అదే నిజమైతే స్వాతి ఎంట్రీ వెనుక నిఖిల్ ఉన్నట్లే . ఇద్దరు మంచి స్నేహితులు. గతంలో %-%కార్తికేయ%-% లో కలిసి నటించారు. ఈ నేపథ్యంలోనే స్వాతికి సినిమా ఛాన్స్ ఈజీగా వచ్చినట్లు తెలుస్తోంది. మరి ఆమె ఎంపికలో నిజమెంతో మేకర్స్ ధృవీకరించాల్సి ఉంది. ప్రస్తుతం స్వాతి సినిమాల్లో నటించలేదు. ఆమె సినిమాలు చేసి రెండేళ్లు అవుతుంది. మరి అవకాశాల రాక చేయలేదా? వచ్చి చేయలేదా? అన్నది తెలియదు గానీ %-%స్వయంభు%-% మాత్రం మంచి కంబ్యాక్ సినిమా అవుతుంది.

# మెగాస్టార్ మూడు సినిమాలు-2025






మెగాస్టార్ చిరంజీవి నటించిన ఒక్క సినిమా కూడా గత ఏడాదిలో విడుదల కాలేదు. ఆ లోటును భర్తీ చేయడం కోసం బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో ప్రేక్షకుల ముందుకు రావాలని భావిస్తున్నారు. ఈ ఏడాదిలో విశ్వంభర సినిమాతో ప్రేక్షకుల ముందుకు రానుండగా, వచ్చే ఏడాదిలో అనిల్ రావిపూడి దర్శకత్వంలో చేయబోతున్న సినిమాతో పాటు శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలోనూ ఒక సినిమాను విడుదల చేసే విధంగా ప్లాన్ చేస్తున్నారు. ఈ ఏడాది ఒకే సినిమాతో చిరంజీవి వచ్చే అవకాశాలు ఉన్నా, మూడు సినిమాల షూటింగ్ ఇదే ఏడాది జరిగే అవకాశాలు ఉన్నాయి. విశ్వంభర సినిమా మరో నెల రోజుల్లో షూటింగ్ పూర్తి కానున్నట్లు సమాచారం అందుతోంది. ఇటీవలే సంక్రాంతికి వస్తున్నాం సినిమాతో సక్సెస్ దక్కించుకున్న దర్శకుడు అనిల్ రావిపూడి దర్శకత్వంలో మెగాస్టార్ చిరంజీవి సినిమాకు సంబంధించిన షూటింగ్ కార్యక్రమాలు మొదలు కాబోతున్నాయి. ఏప్రిల్ లేదా మే నెలలో సినిమా షూటింగ్ ప్రారంభించేందుకు గాను దర్శకుడు అనిల్ రావిపూడి ప్లాన్ చేస్తున్నారు. ఈ విషయాన్ని నిర్మాత సాహు గారపాటి క్లారిటీ ఇచ్చాడు. మెగాస్టార్ చిరంజీవి సైతం ఈ సినిమా షూటింగ్‌ను సమ్మర్‌లో ప్రారంభిస్తామని ప్రకటించాడు. అంతే కాకుండా సినిమాను ఎక్కువ ఆలస్యం చేయకుండా 2025 సంక్రాంతికి విడుదల చేసే విధంగా షూటింగ్‌ను స్పీడ్‌గా పూర్తి చేయాలని భావిస్తున్నట్లు చెప్పుకొచ్చాడు. మొత్తానికి మెగాస్టార్ చిరంజీవి ఈ ఏడాదిలోనే అనిల్ రావిపూడి సినిమాను ముగించే అవకాశాలు ఉన్నాయి. ప్రస్తుతం నానితో సినిమాను చేస్తున్న దసరా చిత్ర దర్శకుడు శ్రీకాంత్ ఓదెల తన తదుపరి సినిమానుచిరంజీవి హీరోగా చేయబోతున్నాడు. అందుకు సంబంధించిన అధికారిక ప్రకటన వచ్చింది. నాని ఈ సినిమాకు ఒక నిర్మాతగా వ్యవహరించబోతున్నాడు. శ్రీకాంత్ ఓదెల చెప్పిన కథకు చిరంజీవి ఫిదా అయ్యారని, ఆయన తన కూతురు సుష్మితను ఈ సినిమా నిర్మాణ భాగస్వామిగా చేయనున్నారు అంటూ తెలుస్తోంది. ఈ రెండు సినిమాల షూటింగ్ ఇదే ఏడాదిలో ప్రారంభించేందుకు చూస్తున్నారు. నానితో చేస్తున్న సినిమా షూటింగ్ పూర్తి అయిన తర్వాత చిరంజీవితో సినిమాను మొదలు పెట్టబోతున్నారు. అందుకు సంబంధించిన అధికారిక ప్రకటన రానుంది. చిరంజీవి మూడు సినిమాలు దేనికి అదే అన్నట్టుగా ఉండబోతున్నాయి. విశ్వంభర సినిమా సోషియో ఫాంటసీ కాన్సెప్ట్‌తో రూపొందుతున్న కమర్షియల్ మూవీ కాగా, అనిల్ రావిపూడి దృకత్వంలో చేయబోతున్న సినిమా పక్కా కామెడీ కమర్షియల్ ఎంటర్‌టైనర్‌గా ఉండబోతుంది. ఇక శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో రాబోతున్న సినిమాలో కాస్త మాస్ అండ్ యాక్షన్ యాంగిల్ ఉండబోతుంది. మొత్తానికి మెగాస్టార్ చిరంజీవి చాలా చాలా విభిన్నంగా సినిమాలు చేయబోతున్నారు. 2025లో మూడు సినిమాల షూటింగ్స్‌తో చిరంజీవి బిజీ బిజీగా ఉండనున్నారు. వచ్చే ఏడాదిలో మెగా ఫ్యాన్స్‌కి పండగే పండగ.

EDITOR, PRINTER, PUBLISHER AND OWNED BY SIRASALA SURESH KUMAR, Printed at M/S MARPU PUBLICATION,# /639-1-7-15, NANDYAL ROAD, CPI COLONY, 4TH ROAD, TADIPATRI-515 411, Ananthapuramu Dist., (A.P.), PUBLISHED AT # 1/639-1-7-15, NANDYAL ROAD,CPI COLONY, 4TH ROAD,TADIPATRI-515 411,Ananthapuramu Dist.,(A.P.). Cell:9398156948,REG.RNI: APTEL/2023/86845, E-Mail:janamnews19@gmail.com